

08 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
బుధవారం | 08 నవంబర్ 2023 | www.navatelangana.com

పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలి

- సీఐటీయు అఖిల భారత కోశాధికారి మండదపు సాయిబాబు



4లో...

కాంగ్రెస్ అధిష్టానం కండ్లు తెరవాలి

- టీపీసీసీ జనరల్ సెక్రెటరీ కృష్ణ ఆవేదన



5లో...

కాంగ్రెస్ బ్యాలెన్స్

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నంతలో కాంగ్రెస్ టిక్కెట్ల కేటాయింపులో బ్యాలెన్స్ చేసింది. జిల్లాకు చెందిన సీనియర్, కొత్త కాంగ్రెస్ ముఖ్యనేతలకు సముచిత ప్రాధాన్యం ఇచ్చినట్లు అభ్యర్థుల కేటాయింపును బట్టి అర్థమవుతోంది. సర్వేతో పాటు కీలక నేతల మాటకూ విలువనిచ్చినట్లు తెలుస్తోంది. రెండో లిస్టు వెలువడిన తర్వాత దాదాపు పది రోజులకు మూడో జాబితాను రిలీజ్ చేశారు. వందమంది అభ్యర్థులతో తొలిరెండు జాబితాలు వెలువడ్డాయి. ఇంకా 19 సీట్లు మాత్రమే మిగిలి ఉండగా దీనిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందినవే ఐదు ఉన్నాయి. ఈ ఐదుగురు ఎవరనే విషయంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఎట్టకేలకు సోమవారం రాత్రి 10 గంటల తర్వాత విడుదల చేసిన జాబితాలోఉమ్మడి జిల్లాలోని నాలుగు స్థానాలకు అభ్యర్థులను కేటాయించారు. పొత్తులో భాగంగా సీపీఐకి కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఇచ్చారు.

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

- అభ్యర్థుల ఎంపికలో ముఖ్య నేతలకు ప్రాధాన్యం
- సర్వే ఒకటే కాకుండా నేతల మాటకూ విలువ
- సీపీఐ- కాంగ్రెస్ పొత్తుతో కొత్తగూడెం కేటాయింపు
- పరస్పరం కలుసుకున్న ఇరుపార్టీల నేతలు
- పొంగులేటి ఇంటికి మట్టా దంపతులు

పొంగులేటికి అధిక ప్రాధాన్యం...

టిక్కెట్ల కేటాయింపులో కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అధిక ప్రాధాన్యం ఇచ్చినట్టు అనిపించింది. ఆయన తర్వాత మల్లు భట్టివిక్రమార్కతో పాటు సీనియర్ నేత రేణుకాచౌదరి మాటనూ పరిగణలోకి తీసుకున్నారు. మొత్తమ్మీద పార్టీ అంతర్గత సర్వేతో పాటు నేతల మాటకు విలువనిచ్చారనేది టిక్కెట్ల కేటాయింపును బట్టి అర్థమవుతోందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి టిక్కెట్ రాగా ఆయన అనుచరులు పాయం వెంకటేశ్వర్లుకు పినపాక, ఇల్లెందు నుంచి కోరం కనకయ్య, అశ్వారావుపేట నుంచి జారె ఆదినారాయణకు టిక్కెట్లు లభించాయి.

పట్టు'భట్టీ' మరీ...

సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్కకు మధిర నుంచి టిక్కెట్ దక్కగా ఆయన అనుచరుడు, భద్రాచలం సిట్టింగ్ ఎమ్మెల్యే పోడెం వీరయ్యకు మళ్లీ అదే స్థానం నుంచి టిక్కెట్ దక్కింది. వీరిద్దరికీ తొలిజాబితాలోనే టిక్కెట్లు రాగా మూడో జాబితాలో వైరా నుంచి మాలోత్ రాందాస్ నాయక్‌కు టిక్కెట్ ఇప్పించుకోవడంలో భట్టి సక్సెస్ అయ్యారు. వాస్తవానికి ఇక్కడి నుంచి పొంగులేటి ఫాలోవర్‌గా ఉన్న విజయాబాయికి టిక్కెట్ దక్కుతుందని అందరూ భావించారు. ఈ సీటు విషయంలోనే సీపీఐ(ఎం), కాంగ్రెస్‌ల పొత్తులు వికటించాయి.

చర్చనీయాంశంగా మారిన వైరా

సీటును చివరకి భట్టి తన అనుచరుడు ▸ మిగతా 3లో...



సీపీఐ పాలేరు నియోజకవర్గం మీటింగ్‌లో ప్రసంగిస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఇల్లందు సీపీఐ(ఎం) అభ్యర్థిగా దుగ్గి కృష్ణ

నవతెలంగాణ-కామేపల్లి



ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థిగా దుగ్గి కృష్ణను పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించి ఎంపిక చేసింది. దీంతో పార్టీ కార్యకర్తలతో పాటు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. దుగ్గి కృష్ణది ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం. తండ్రి నరసయ్య, తల్లి అనంతమ్మ కాగా తండ్రి సిపిఎం పార్టీ మద్దులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గెలుపొంది ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేశారు. తండ్రిని స్ఫూర్తిగా తీసుకొని దుగ్గి కృష్ణ సీపీఐ(ఎం)లోకి వచ్చారు. పార్టీ మండల కార్యదర్శిగా పని చేయడంతో పాటు ప్రస్తుతం పార్టీ జిల్లా కమిటీ సభ్యులుగా, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులుగా పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేటి వరకు పోరాటాలు చేస్తూనే ఉన్నారు. గిరిజనుల పోడు భూముల పట్టాల కోసం, గిరిజనేతరుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేశారు. ప్రజల కోసం జైలుకు కూడా వెళ్లారు. ఇల్లందు నియోజకవర్గం అంటేనే కమ్యూనిస్టుల గడ్డ. సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కృష్ణకు అడుగడుగునా ఆదరణ లభించే అవకాశాలు బాహటంగా కనబడుతున్నాయి. నిత్యం ప్రజలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాదయాత్రతో పాటు సైకిల్ యాత్ర చేసి సమస్యలను తెలుసుకొని ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందించిన ఘనత దుగ్గికి ఉన్నది. సీపీఐ(ఎం) రాష్ట్ర, జిల్లా నాయకత్వం తనను గుర్తించి ఎన్నికల బరిలో నిలబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర జిల్లా కమిటీకి కృతజ్ఞతలు : అంబటి శ్రీనివాసరెడ్డి దుగ్గి కృష్ణకు ఎమ్మెల్యే సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీలో నిలబెట్టినందుకు పార్టీ రాష్ట్ర, జిల్లా కమిటీకి సిపిఎం పార్టీ కామేపల్లి మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, మండల కమిటీ, మండల కార్యకర్తలు కతజ్ఞతలు తెలిపారు. సీపీఐ(ఎం) కార్యకర్తలతో పాటు సానుభూతిపరులు అభిమానులు అత్యధిక ఓట్లువేయాలని కోరారు.

తనకు ఒక్క అవకాశం ఇవ్వండి

ప్రముఖులను కలిసిన సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్

- కమ్యూనిస్టులు చట్ట సభల్లో ఉండాలి

నవతెలంగాణ-ఖమ్మం



ఖమ్మం నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై నిరంతరం ఆందోళన చేస్తున్న ఖమ్మం అసెంబ్లీ సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్ గెలుపు కోరుతూ మంగళవారం నగరంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం పుర ప్రముఖులు మేకల బిక్షంను కలిసి తమ పార్టీని గెలిపించాలని శ్రీకాంత్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మి నర్సయ్య నీతి నిజాయితీగా పని చేశారని వారి అడుగు జాడల్లో నడవటానికి తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించినట్లు, రాబోయే కాలంలో కమ్యూనిస్టులు చట్ట సభల్లో వుండటం అవసరమని తెలిపారు. వివిధ పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, కానీ ప్రజా సమస్యలపై, కార్మిక సమస్యలపై పోరాటాలు చేసింది కేవలం సీపీఐ(ఎం) మాత్రమే అని పేర్కొన్నారు. ఈ ప్రచారంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, నాయకులు టి విష్ణు వర్ధన్, బండారు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



సుకుమా జిల్లాలో ఎదురు కాల్పులు

- నలుగురు జవాన్లకు తీవ్ర గాయాలు
- ఎన్నికల సిబ్బంది సురక్షితం
- ఐదు నుంచి 6 మంది మావోయిస్టులు మృతి : పోలీసులు

3లో...

నన్ను కలవడానికి ఎవరి అపాయింట్మెంట్ అవసరం లేదు

- ప్రజలతోనే ఉన్న సండ్ర వెంకట వీరయ్య

నవతెలంగాణ-వేంసూరు



నన్ను కలవడానికి ఎవరి అపాయింట్మెంట్ అవసరం లేకుండా నిత్యం ప్రజలతోనే ఉన్నానని బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య అన్నారు. బుధవారం మర్లపాడు, వేంసూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వ్యాపార కూడలిలో ప్రజలను కలుసుకుని తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వ్యాపారస్తులను కోరారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ ప్రతి సమస్య నా సమస్యగా భావించి ప్రజలతోనే మమేకమై ఇప్పటివరకు ఉన్నానని ప్రజలు మళ్ళీ అవకాశం ఇస్తే నీతోనే ఉంటానని అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, గుత్తా శ్రీనివాసరావు, కంటే వెంకటేశ్వరరావు, మందపాటి వేణుగోపాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కోటేశ్వరరావు, సురేష్, రావూరి శ్రీనివాసరావు నూనె హరిబాబు తదితరులు ఉన్నారు.

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
ఖమ్మం
బుధవారం | నవంబర్ 08 2023 | www.navatelangana.com

అన్నదాతలు పత్తిని సీసీఐ కేంద్రాలకు తీసుకురండి : డీఏఓ

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

అన్నదాతలు తాము పండించిన పత్తిని సీసీఐ కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధరకు విక్రయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల సూచించారు. మండల పరిధిలో పొన్నెకల్లు జిన్నింగ్ మిల్లులోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్నిమంగళవారం ఆమె పరిశీలించారు. పత్తి ప్రాసెసింగ్, పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విజయ నిర్మల మాట్లాడారు. సీసీఐ ద్వారా పత్తి క్వింటాకు రూ.7,020లు మద్దతు ధర చెల్లిస్తున్నారని వివరించారు. తేమ శాతం 12 లోపు ఉండే విధంగా చూడాలన్నారు. ఫోన్ నంబర్‌ను ఆధార్, బ్యాంకు ఖాతాకు లింకు చేసుకొని ఉండాలన్నారు. రైతులు ఆధార్, బ్యాంకు ఖాతా, భూమి పత్రాలు నకలు తీసుకొని కొనుగోలు కేంద్రానికి రావాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ విజయచంద్ర, డీఎంఓ అలీం, మద్దులపల్లి మార్కెట్ కార్యదర్శి ఆంజనేయులు, సీపీఓ అవినాష్, ఏఓ నాగేశ్వరరావు, ఏఈఓ విజయ్ కుమార్, జిన్నింగ్ మిల్లు యజమాని గుడవర్తి శ్రీనివాసరావు రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ తరలిపోకుండా కృషి చేసిన వ్యకి శ్రీకాంత్

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో త్రీ టౌన్ ప్రాంతంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఖమ్మం అసెంబ్లీ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎర్రా శ్రీకాంత్‌తో కలిసి పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ ఖమ్మం నగరం నడిబొడ్డున ఉన్న ఈ వ్యవసాయ మార్కెట్‌ని కార్పొరేట్, రియల్ ఎస్టేట్, పెట్టుబడిదారుల అవసరాల కోసం ఇక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించాలని ప్రయత్నం చేస్తే దీనివలన ఈ మార్కెట్ మీద ఆధారపడి బతుకుతున్న కార్మికులు ఇబ్బందులకు గురవుతారన్నారు. ఈ ప్రాంతం,చిన్న చిన్న వ్యాపారాలు దెబ్బతింటాయని, దీనివల్ల వేల కుటుంబాలు రోడ్డు మీద పడతాయని, సిపిఎం ఆలోచించి పోరాటాల రూపకల్పన చేసి పోరాటాల ఉద్యమాలకు నాయకత్వం వహించిన వ్యక్తి యర్రా శ్రీకాంత్ అన్నారు. కావున మీరందరూ తప్పకుండా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకి ఓటు వేసి యర్రా శ్రీకాంత్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రావు, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజనేపల్లి శ్రీనివాసరావు, 31వ డివిజన్ కార్పొరేటర్ యర్రా గోపి, 35వ డివిజన్ కార్పొరేటర్ ఏల్లంపల్లి వెంకట్రావు, బండారు యాకయ్య , పత్తిపాక నాగ సులోచన, బండారు వీరబాబు, ఎస్ కే సైదులు, శీలం వీరబాబు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎర్ర రమేష్, సిపిఎం త్రీ టౌన్ నాయకుడు ఎస్కే బాబు, పోతురాజు, జార్జి , పగడాల మోహన్ రావు, వేల్పుల నాగేశ్వరరావు, మద్ది సత్యం, పాశం సత్యనారాయణ, కొట్టి అలివేలు, రంగు హనుమంతచారి, గబ్బెటి పుల్లయ్య, ఎస్కే మస్తాన్, యర్రా మల్లికార్జున, యర్రా నగేష్, యర్రా రంజిత్ ,యర్రా సాయి, యర్రా నాగరాజు, తదితరులు పాల్గొన్నారు..

పలువురిని కలిసి మద్దతు కోరిన కూనంనేని

నవతెలంగాణ- ఖమ్మం

భారత కమ్యూనిస్టుపార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మంగళవారం ఖమ్మంలో పలువురిని కలిసి మద్దతు కోరారు. తొలుత సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా కార్యాలయానికి చేరుకొని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావును కలిశారు. కాంగ్రెస్, సీపీఐ(ఎం) మద్దతుతో పోటీచేస్తున్న తనకు ప్రజాపంథా మద్దతు ఇవ్వాలని కోరారు. పోటు రంగారావు సాంబశివరావు అభ్యర్థిత్వం పట్ల సానుకూలంగా స్పందించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను కలిశారు. తనకు మద్దతు తెలపడం పట్ల సీపీఐ(ఎం)కు కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు. ఇరువురు రాష్ట్ర కార్యదర్శులు వర్తమాన రాజకీయాలపై కొద్దిసేపు చర్చించారు. కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-చైర్మెన్ పొంగిలేటి శ్రీనివాసరెడ్డిని కూనంనేని నేతృతంలోని సీపీఐ బృందం కలిసింది. కొత్తగూడెం నియోజకవర్గంలోని పరిణామాలపై పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కూనంనేని సాంబశివరావులు చర్చించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపైన ఇరువురు నాయకులు చర్చించారు. కూనంనేని వెంట సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి ఉన్నారు. కూనంనేని కలిసిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు పోతినేని సుదర్శన్, నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, పాలడగు భాస్కర్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి, ప్రజా పంథా నాయకులు ఆవుల అశోక్ తదితరులున్నారు.

బీఆర్ఎస్‌కు మూకుమ్మడి రాజీనామాలు

నవతెలంగాణ- తల్లాడ

మండలంలో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు మంగళవారం రాజీనామా చేశారు. తల్లాడ జీఎన్ఆర్ గార్డెన్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, గుండేటి వీరారెడ్డి ఆధ్వర్యంలో సమావేశమైన నాయకులు రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా మండలంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని పనిచేశామని, నేటి నుండి ఎమ్మెల్యే సండ్ర నిరంకుశత్వం నుండి స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామన్నారు. నలుగురు సర్పంచులు, ఆరుగురు ఉప సర్పంచులు, ముగ్గురు ఎంపీటీసీలు పదిమంది మాజీ ఎంపీటీసీలు, ఇద్దరు మాజీ ఎంపీపీలు, ఒక మాజీ జడ్పిటిసి, 16 మంది మాజీ సర్పంచులు, ఆరుగురు మాజీ ఉప సర్పంచులు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రెండు మూడు రోజుల్లో తల్లాడ మండలం నుండి పెద్ద ఎత్తున భారీ చేరికలు ఉంటాయని, కార్యకర్తలు అందరూ సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మట్టరాగమయి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేమిరెడ్డి కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మోకర ప్రసాద్, సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, మారళ్ళ మమత, ఆధూరి దాసురావు, కొమ్మినేని ప్రభాకర్‌రావు, అనుమల బుద్ధిసాగర్, పొట్టేటి జనార్దన్‌రెడ్డి లక్ష్మీనారాయణ, దర్గయ్య పాల్గొన్నారు.



భట్టి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ - ఎర్రుపాలెం

ఈ నెల జరగనున్న శాసనసభ ఎన్నికలలో మధిర అ సెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు భట్టి విక్రమార్క తొమ్మిదో తారీఖున నామినేషన్ వేనున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 9వ తేదీన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నామినేషన్ కార్యక్రమం నిర్వహించబడుతున్నదని, ఉదయం తొమ్మిది గంటలకి కార్యకర్తలందరూ క్యాంప్ కార్యాలయానికి రావాలని సూచించారు. అనంతరం ర్యాలీగా బయలు దేరి నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు పివిఆర్ కళ్యాణ మండపం ఎదురుగా ఇందిరాగాంధీ సభా ప్రాంగణం వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాలను విజయ వంతం చేయవలసిందిగా కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు అభిమానులను కోరారు. కార్యక్రమంలో డిసిసిపి బ్యాంక్ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, శీలం ప్రతాపరెడ్డి, బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీనివాసరావు, తల్లపురెడ్డి నాగిరెడ్డి, అనుమోలు వెంకటకృష్ణా రావు, మల్లెల లక్ష్మణరావు, శీలం వెంకటరామిరెడ్డి, వేజెండ్ల సాయికుమార్, షేక్ ఇస్మాయిల్, కంచర్ల వెంకట నరసయ్య, రాజీవ్‌గాంధీ, భూక్య శ్రీనివాసరావు, గుడేటి బాబురావు, అనిల్‌కుమార్, రాజేష్, ఏడుకొండలు పాల్గొన్నారు.

ప్రజాతంత్రశక్తులను గెలిపించండి : సీపీఐ

నవతెలంగాణ-కొణిజర్ల

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాతంత్ర శక్తులను గెలిపించాలని సీపీఐ మండల కార్యదర్శి వేములకొండ రమేష్, జిల్లా సిపిఐ సమితి సభ్యులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని రామ నర్సయ్య నగర్, అన్నవరం, తుమ్మలపల్లి, తనికెళ్ళ, అమ్మపాలెం, చిన్నగోపతి, పెద్దగోపతి, చిన్నమనగాల, కాసారం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు కొత్తగూడెం శాసనసభ కాంగ్రెస్, సీపీఎం, బలపరిచిన సిపిఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారన అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో మనకున్న మన బంధువులు శ్రేయోభిలాషులను కలిసి సిపిఐ, పార్టీ ని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కంపసాటి వెంకన్న, పాపగంటి సుదర్శన్, అజ్మీర బాలాజీ, యాస వెంకటేశ్వర్లు, గడల శ్రీనివాసరావు, గునగంటి వెంకట లక్ష్మీనారాయణ, మోదుగు చిన్న వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బోడేపూడి రాజా

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో బోడేపూడి ట్రస్ట్ వ్యవస్థాపకులు బోడేపూడి రాజా కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం ఖమ్మం బైపాస్‌రోడ్‌లోని తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, యాత్ కాంగ్రెస్ నాయకులు మాధంశెట్టి సంపత్, అనిల్ పాల్గొన్నారు.

వ్యాపారులపై బైండోవర్ కేసులు

నవతెలంగాణ- పెనుబల్లి

పెనుబల్లి మండల కేంద్రంలోని విఎం బంజర్ కిరాణా షాపుల యజమానులపై ఎక్సైజ్ అధికారులు మంగళ వారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. కాపుసారా తయారీకి బెల్లం విక్రయిస్తున్నారనే అనుమానంతో కిరాణా షాపులు అందరిపై మూకుమ్మడిగా బైండోవర్ కేసులు నమోదు చేసి తాసిల్దార్ ప్రతాప్ ఎదుట హాజరు పర్చారు. త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో మద్యం నియంత్రణకు గాను ఈ చర్యలు చేపట్టినట్టు ఎక్సైజ్ అధికారులు చెప్పారు.

గ్రామీణ తపాలా సేవలను వినియోగించుకోండి

నవతెలంగాణ-ఎర్రుపాలెం

గ్రామీణ తపాలా సేవలను వినియోగించుకోవాలని మధిర డివిజన్ ఐపిఓ బాజీ ప్రజలను కోరారు. బనిగండ్లపాడు గ్రామం నందు జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ బ్యాంకులలో నిర్వహించు డిపాజిట్, ఇన్సూరెన్స్ ఎన్ఆర్ఈజీఎస్ ప్రధానమంత్రి ముఖ్యమంత్రి సహాయక సేవలు, రైతుబంధు, సుకన్య వంటి పథకాల లావాదేవీలను గ్రామీణ తపాలా సేవలు ద్వారా ప్రజలు వినియోగించుకోవలసినదిగా కోరారు. కార్యక్రమంలో ఉదయ నవీన్, గోపాలకృష్ణ, మణికంఠ, గ్రామీణ బిపిఎంలు, జిడిఎస్‌లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్ కిట్లు పంపిణీ

నవతెలంగాణ -ఎర్రుపాలెం

మండల పరిధిలోని బనిగండ్ల పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యులు డాక్టర్ వీరబాబు ఆధ్వర్యంలో జరిగిన ఆశాడే కార్యక్రమంలో ఆశా కార్యకర్తలకు హెూమ్ బేస్డ్ కేర్ ఫర్ యంగ్ చిల్డ్రన్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శశిపూర్ణ, డాక్టర్ వెంకట్ లాల్, సిహెచ్ఓ కాంతమ్మ, హెచ్ఇఓ సదాశివరావు, పిహెచ్ఎన్ రాణి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.1.20 లక్షలు పట్టివేత

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి క్రాస్‌రోడ్‌లో చెక్ పోస్టు వద్ద మంగళవారం పోలీసులు ఆధారాలు లేని రూ.1.20 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. కారేపల్లి కి చెందిన బానోత్ బిక్షపతి వ్యవసాయ పెట్టుబడి కోసం కామేపల్లి నుండి అప్పు తెచ్చుకుంటున్న సమయంలో పోలీసులో తనిఖీలలో పట్టుబడ్డాడు. అతన్ది ఆధారాలు చూపకపోవటంతో వాటిని స్వాధీనం చేసుకోని ఎలక్షన్ అధికారులకు అప్పగించారు.

ఆరు కేజీల గంజాయి స్వాధీనం

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం తనిఖీలు నిర్వహించి ఆరు కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఖమ్మం వన్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ కె.రాజు తెలిపారు. ఒడిషా రాష్ట్రం గంజాం జిల్లా జగన్నాథపూర్‌కు చెందిన సంతోష్ స్వైన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా కోణార్క్ ఎక్స్ప్రెస్ రైలులో ఖమ్మం చేరుకొని బస్ ద్వారా హైదరాబాద్ వెళ్ళడానికి బస్ స్టాండ్‌కి వెళ్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.1.52 లక్షలు ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు రబ్బానీ, లత, సిబ్బంది రామారావు, శశికాంత్, రమేష్, రవి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు బియ్యం వితరణ

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలంలోని మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ సూచనలతో మంగళవారం కుటుంబానికి క్వింటా చొప్పును బియ్యంను బీఆర్ఎస్ కార్యకర్తలు అందజేశారు. భల్లునగర్‌తండాలో గుగులోత్ రాధ, వెంకిట్యాతండాలో బాదావత్ కాంతి ఇటివల మృతి చెందారు. వారి కుటుంబాలను బీఆర్ఎస్ కార్యకర్తలు పరామర్శించి బియ్యంను అందజేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ భగవాన్‌నాయక్, బానోత్ రవి, మాలోత్ శోభన్, బాదావత్ రాము, గుగులోత్ శివ, బానోత్ భాస్కర్, గణేష్, బానోత్ వెంకట్రామ్, రమేష్ పాల్గొన్నారు.

అశ్వారావుపేట కాంగ్రెస్ అభ్యర్థిగా జారే ఆదినారాయణ

నవతెలంగాణ-అశ్వారావుపేట



అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎట్టకేలకు పార్టీ అధిష్టానం జారే ఆదినారాయణను ఖరారు చేసింది. ఈ నియోజక వర్గానికి ఈ పార్టీ నుండి మొత్తం ఎనిమిది మంది దరఖాస్తు చేసుకున్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడిగా జారే ఆదినారాయణ, రేణుకా చౌదరి మద్దతు దారుగా తాటి వెంకటేశ్వర్లు, మల్లు బట్టి విక్రమార్క అనుయాయులుగా సున్నం నాగమణిలు ఈ ముగ్గురి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. చివరకి పొంగులేటి వర్గానికే సీటు ఖరారు చేసారు.

పేరు: జారే ఆదినారాయణ
తండ్రి: సత్యనారాయణ
కులం కోయ(ఎస్టీ)
పుట్టిన తేదీ: 08/07/1983
వయసు 40 సంవత్సరాలు
వృత్తి : వ్యవసాయం
స్వగ్రామం/నివాసం: గండుగులపల్లి గ్రామం, దమ్మపేట మండలం
విద్యార్హత : ఎమ్మెస్సీ(మ్యాథ్స్), బీపీఈడీ

అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయుడుగా పనిచేసి రాజీనామా చేశారు.

2014లో టీఆర్ఎస్ తరుపున అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమికి గురయ్యారు. 2018లో టీఆర్ఎస్ టికెట్ ఆశించినా దక్కలేదు.

రెజోనెన్స్ విద్యా సంస్థలలో ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఖమ్మం

నగరంలోని వీడియోస్ కాలనీలోని వేదిక ఫంక్షన్ హాల్ లో రెజోనెన్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం నగరం అన్ని రంగాలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందిందని, ఇక్కడ ప్రజలకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించామని అన్నారు. ఒకప్పుడు ఇక్కడ కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడిన సందర్భాలు ఒకసారి గుర్తు చేసుకోవాలని కోరారు. విద్యా, వైద్యం, తదితర కారణాలతో చుట్టూ పక్కల మండలాలు, పక్క జిల్లాల నుండి కూడా ఖమ్మంనకు వస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని, అందుకు కారణం బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇక్కడ జరిగిన అభివృద్దే కారణం అన్నారు. ముఖ్యంగా ఇక్కడ ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో విద్యా, వైద్యం అద్భుతంగా అందుతుందని, ప్రజలకు కావాల్సిన ప్రాథమిక అవసరం ఇదే అని అన్నారు. ప్రైవేట్ విద్యా వ్యవస్థలు అనేకం ఇటీవలే కాలంలో రావడం ద్వారా ఉద్యోగాలు పెరిగి, ఇక్కడ స్థిర నివాసం ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్లు



అర్.నీలిమ నాగేంద్ర కుమార్, శ్రీధర్, నియోజకవర్గాల ఎన్నికల సమన్వయకర్త ఆర్జేసి కృష్ణ, డీసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, గొల్లపూడి రాంప్రసాద్, రాం చందర్, అమరగాని వెంకన్న, బత్తుల మురళీ, సంధ్య రాణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

త్రివేణిలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కొత్తగూడెం టౌన్

స్థానిక లక్ష్మీదేవి పల్లిలో గల త్రివేణి పాఠశాల నందు నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న పురస్కారం, లెనిన్ శాంతి బహుమతి అందుకున్న భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్. సి.వి. రామన్ జన్మదిన పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి జగదీష్ సి.ఆర్.ఓ. కాట్ర గడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ శ్రీనివాస్ సింగ్ వై.వి .సురేష్ వైస్ ప్రిన్సిపల్ సౌజన్య పాల్గొన్నారు.



కాంగ్రెస్ బ్యాలెన్స్

మొదటి పేజీ తరువాయి

రాందాస్ నాయక్‌కు ఇప్పించుకోగలిగారు. అయితే ఇక్కడ పార్టీ అంతర్గత సర్వేపై అనుమానాలు నెలకొన్నాయి.

ఉమ్మడి నేత మట్టాకు ఊరట...

కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ల కేటాయింపులో చర్చనీయాంశంగా మారిన నియోజకవర్గాల్లో మరొకటి సత్తుపల్లి. ఈ స్థానం నుంచి మట్టా దయానంద్ విజయ్‌కుమార్ టిక్కెట్ ఆశించారు. ఇంతలోనే దయానంద్ ఎస్సీ సామాజికవర్గానికి చెందినవారు కాదనే వాదన ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఆయన భార్య రాగమయి టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. దాదాపు 2013 నుంచి పొంగులేటి వెంట ఉంటున్న దయానంద్ కొద్దిరోజుల క్రితం శ్రీనివాసరెడ్డికి దూరమయ్యారు. ఈ క్రమంలో కొండూరు సుధాకర్‌ను పొంగులేటి ముందుకు తెచ్చారు. ఆయన టిక్కెట్ కోసం శతవిధాలా ప్రయత్నం చేశారు. సుధాకర్ కూడా నియోజకవర్గంలో పాదయాత్ర సైతం చేశారు. పొంగులేటికి దూరమైన దయానంద్ కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరికి దగ్గరయ్యారు. అంతర్గతంగా ఏమి జరిగిందో గానీ మొత్తమ్మీద మట్టా రాగమయికి టిక్కెట్ లభించడంతో రేణుకాకు సైతం కేటాయింపుల్లో ప్రాధాన్యం ఇచ్చినట్టయింది.

పరస్పర కలయికలు...

సోమవారం రాత్రి టిక్కెట్లు కేటాయించగా మంగళవారం ఉదయానికే మట్టా దంపతులు ఖమ్మంలోని పొంగులేటి ఇంటికి వచ్చారు. ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. జరిగిన పొరపాట్లను మనస్సులో పెట్టుకోకుండా తమ గెలుపునకు సహకరించాల్సిందిగా కోరారు. అందుకు శ్రీనివాసరెడ్డి నుంచి కూడా సానుకూల స్పందనే వచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పొత్తులో భాగంగా తనకు సహకరించాల్సిందిగా కోరుతూ పొంగులేటి ఇంటికి వచ్చి మరీ కలిశారు. ఆ తర్వాత పొంగులేటి సైతం సీపీఐ జిల్లా కార్యాలయానికి వెళ్లి ఆ పార్టీ పాలేరు నియోజకవర్గ మీటింగ్‌లో పాల్గన్నారు. మొత్తమ్మీద కాంగ్రెస్ అన్ని నియోజకవర్గాల అభ్యర్థులను ఫైనల్ చేసుకొని ప్రచార జోరును పెంచేందుకు సిద్ధమవుతోంది.

నాడు అసౌకర్యాల్లో నెంబర్ వన్

నేడు అభివృద్ధిలో నెంబర్ వన్

విలేకరుల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు

నవతెలంగాణ - అశ్వారావుపేట

తెలంగాణ రాక మునుపు అసౌకర్యాలలో నెంబర్ వన్‌గా ఉన్న రాష్ట్రం, స్వరాష్ట్రం సిద్ధించిన తరువాత అభివృద్ధిలో నెంబర్ వన్ గా రూపొందిందని, రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్‌కు ప్రజలు మద్దతుగా నిలిచి బ్రహ్మారథం పడుతున్నారని బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు. అశ్వారావుపేటలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ నామ ఈ సందర్భంగా అశ్వారావుపేట లో జరిగిన విలేకరుల సమావేశంలో మెచ్చా నాగేశ్వరరావుతో కలసి మాట్లాడారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి కెసిఆర్ అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని అన్నారు. పార్లమెంట్లో వ్యవసాయ బిల్లును అడ్డుకున్నానని రాహుల్ చెప్పడం విడ్డూరంగా ఉందని,అసలు ఆయన పార్లమెంట్ కే రాలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని తెలంగాణ నుంచి పారదోలాలని పిలుపు నిచ్చారు. త్వరలో జరిగే అశ్వారావుపేట ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని నామ విజ్ఞప్తి చేశారు. రైతు బిడ్డగా రైతుల సమస్యలు దగ్గరగా చూశానని చెప్పారు. నీళ్లు, కరెంట్, పెట్టుబడి లేక అప్పులు చేసి రైతులు ఆత్మహత్య చేసుకున్న చరిత్ర గతంలో ఉండేదని, కేసీఆర్ వచ్చిన తర్వాత పరిస్థితి బాగుపడిందన్నారు. రైతు సంక్షేమ రాజ్యం తీసుకు వచ్చారని చెప్పారు.

ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు పరిశీలన:

ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు స్థానిక



ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు తో కలసి అశ్వారావుపేట సీఎం ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించారు. సభ విజయవంతానికి పార్టీ నాయకులకు నామ పలు సూచనలు చేశారు. భారీగా తరలివచ్చి, సభను జయప్రదం చేయాలని నామ ప్రజలను కోరారు.

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలే ప్రజలకు శ్రీరామరక్ష

మధిర పట్టణ అభివృద్ధి భట్టి విక్రమార్కతోనే సాధ్యం : మల్లు నందిని

నవతెలంగాణ-మధిర



కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష లాంటివని సీఎల్పీ నేత, మధిర ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని అన్నారు. మంగళవారం పట్టణంలోని 18వ వార్డులో ఆమె స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు మహిళ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసిన ఆమె అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం జరుగుతుందని అన్నారు. పట్టణాన్ని మధిర నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే బట్టి విక్రమార్కదేనని కాంగ్రెస్ పార్టీ హాయంలోనే సుమారు 1800 కోట్లతో ఈ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ప్రజలకు వివరించారు. ప్రచారంలో పాల్గొన్న ఆమెకు పెద్ద ఎత్తున వార్డు ప్రజలు సాదర ఆహ్వానం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలిస్తేనే మరిన్ని పథకాలు

ఎన్నికల ప్రచారంలో కమల్ రాజు

నవతెలంగాణ-చింతకాని



రాష్ట్రంలో మరిన్ని పథకాలు అమలవుతాయని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయితేనే ప్రస్తుత సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అన్నారు. మంగళవారం చింతకాని మండలంలో పలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన వాటిని సమకూర్చానని వివ రించారు. మీకు మరింత సేవ చేసేందుకు ఈ ఎన్నికల్లో మీ ఆశీర్వాదం కావాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి తనను గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల మాట్లాడుతూ కమల్ రాజు గెలుపు మధిర అభివృద్ధికి మలుపు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, ఎంపిపి పూర్ణయ్య వైస్ ఎంపిపి హనుమంతరావు, జడ్పిటిసి కిషోర్, ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

సుకుమా జిల్లాలో ఎదురు కాల్పులు

నవతెలంగాణ-చర్ల

సార్వత్రిక ఎన్నికల జరుగుతున్న సమయంలో మావోయిస్టులకు ఎలక్షన్ డ్యూటీలో ఉన్న పోలీసులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఐదు నుంచి ఆరు మంది మావోయిస్టులు మృతి చెందారు. ఒకచోట ఒక్కరూ మరోచోట ముగ్గురు జవాన్లకు గాయాలయ్యాయి. మంగళవారం మధ్యాహ్నం 2:20 గంటలకు, ఓటింగ్‌ను సురక్షితంగా నిర్వహించేందుకు చింతగుఫా పోలీస్ స్టేషన్ పరిధిలోని మినప్ప, దులేద్ మధ్య ప్రాంతంలో ఆధిపత్యం కోసం వచ్చిన కోబ్రా 206 వాహిని ఎస్‌టీఎఫ్ బలగాలపై మావోయిస్టులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. భద్రతా బలగాలు ప్రతీకార చర్యలు చేపట్టాయి. దాదాపు 30 నిమిషాల పాటు ఇరువైపుల నుంచి జరిగిన కాల్పుల్లో మావోయిస్టులు భద్రతా బలగాలను మట్టుబెట్టడం చూసి అటవీ కొండలపైకి పారిపోయారు. ఎన్‌కౌంటర్‌లో 5-6 మంది మరణించారు. చాలా మంది మావోయిస్టులు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఈ దాడిలో కోబ్రా 206 కార్ప్సుకు చెందిన ఇద్దరు సైనికులు గాయపడ్డారు. మిగతా సైనికులందరూ సురక్షితంగా ఉన్నారు.

ఛత్తీస్‌గఢ్ ఏర్పాటైన తర్వాత తొలిసారిగా మీనప్ప, అల్మగుండలో ఓటింగ్ నిర్వహించారు. మినప్పలో 113 మంది, అల్మగుండలో 247 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యంపై తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఓటింగ్ అనంతరం, పోలింగ్ బృందం భద్రతా బలగాలు సురక్షితంగా తమ శిబిరానికి చేరుకున్నారు. ఇదిలా ఉండగా 2 కోబ్రా 206 మంది సైనికులు గాయపడ్డారు. సైనికులంతా పోలింగ్ పార్టీ బందోబస్తులో నిమగ్నమయ్యారు. గాయపడిన సైనికులను హెలికాప్టర్ ద్వారా తరలించి చికిత్స చేపించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో 5-6 మంది మావోయిస్టులు చనిపోయారని, గాయపడ్డారని పోలీసులు పేర్కొన్నారు.



అభివృద్ధి చేశా.. ఇంకా చేస్తా.. ఆదరించండి

బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

నవతెలంగాణ-తల్లాడ

సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధికి తన పరిధికి మించి నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేశానని, సత్తుపల్లి శాసన సభ్యునిగా గెలిపిస్తే మిగిలిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ తల్లాడలో మంగళవారం షాపు టూ షాపుకు తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డి.శ్రీనివాసరావు, డి.వెంకట్ లాల్, ఆర్.వీర మోహన్ రెడ్డి, డి.శ్రీనివాస్ రెడ్డి, జివిఆర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

9న పాలేరు సీపీఐ(ఎం) అభ్యర్థి నామినేషన్

నవతెలంగాణ-రఘునాథపాలెం



పాలేరు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థిగా తమ్మినేని వీరభద్రం ఈనెల 9న నామినేషన్ ప్రక్రియను విజయవంతం చేయాలని, మంగళవారం రూరల్ మండలం కామంచికల్లు, ముత్యాలగూడెం, పాటివారి గూడెం జాన్ బాధ్ తండాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జోన్ కమిటీ బాధ్యులు పి.సంగయ్య మాట్లాడుతూ ప్రజల కోసం సిపిఎం అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో మన అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల కమిటీ బాధ్యులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం జిల్లా బాధ్యులు భూక్య కృష్ణ, కామంచికల్ శాఖ కార్యదర్శి అనంతిని వీరయ్య, సభ్యులు చెరుకూరు మురళి, చెరుకూరి వెంకట నరసయ్య, హనుమంతు శేషగిరి, చిరంజీవి జాన్ బాద్ తండా కార్యదర్శి కోటేష్, మంగ్య, సూక్య సభ్యులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థుల విజయం కోసం ప్రచారం

ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్

నవతెలంగాణ- ఖమ్మం



ఈనెల 30న జరగబోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక ఎన్నికల్లో పోటీలో నిలబడుతున్న సిపిఎం అభ్యర్థుల విజయం కోసం ప్రజానాట్యమండలి ప్రచారం చేస్తుందని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్ అన్నారు. మంగళవారం ఖమ్మం మంచికంటి భవనంలో ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, ఇటు ప్రజల పక్షాన పోరాటాల నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రజానాట్యమండలి కళాకారులు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారంలో పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రజలు ఆలోచించి ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ నిరంతరం ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా నిలబడుతున్న సిపిఎం అభ్యర్థుల సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, అసెంబ్లీలో ప్రజా సమస్యల చర్చ జరుగుతుందని ప్రశ్నించే గొంతులు అసెంబ్లీలో అడుగు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నామ లక్ష్మీనారాయణ, మారుతి కొండల్, గోపాలరావు, ఉపేందర్, జ్యోతి, లింగయ్య, మల్లయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి

నవతెలంగాణ-వైరాటౌన్



వైరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశ వర్కర్ల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించబడాలంటే చట్ట సభలలో కార్మిక సమస్యల మీద ప్రశ్నించే వాళ్ల కావాలంటే సిపిఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యేలు అవసరమని అన్నారు. వైరా నియోజకవర్గంలో సిఐటియు బలపరిచిన సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థి భూక్యా వీరభద్రం సుత్తికొడవలి నక్షత్రం గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శైలజ, ఆదిలక్ష్మి, సుజాత, రేణుక, మహేశ్వరి, దీప, గీత, అమృత, నాగమణి, ద్వారక, రజిని, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-వైరా



వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ మంగళ వారం వైరా మండల గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్‌తో కలిసి గండుగులపాడు, లక్ష్మీపురం, ముసలమడుగు, దాచావరం, గరికపాడు, లింగన్నపాలెం గ్రామాలలో ఆయన ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో దేవాలయంలో పూజలు నిర్వహించారు. చర్చిలో ప్రార్థన జరిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి కనకదుర్గ, ఎంపీపీ పావని, మునిసిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కౌన్సిలర్, వనమా విశ్వేశ్వరరావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి మోహన్ రావు, దిశా జిల్లా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

తండ్రి గెలుపు కోసం కూతురు ప్రచారం

కారు గుర్తుకు ఓటేసి కమల్‌రాజును గెలిపించాలి

నవతెలంగాణ-ఎర్రుపాలెం



ఈ నెల 30 తేదీన జరిగే శాసన సభ ఎన్నికలలో మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లింగాల కమల్ రాజుకు కారు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తండ్రి గెలుపు కోసం కూతురు అభిజ్ఞ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం గ్రామం నందు పార్టీ నాయకులతో కలిసి మేనిఫెస్టోని అందించి కమల్ రాజు విజయాన్ని కాంక్షిస్తూ ఓటర్లను ఓట్లు వేయమని అభ్యర్థించారు. కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పిటిసి శీలం కవిత, గ్రామ పంచాయతీ సర్పంచ్ మొగిలి అప్పారావు, ఎంపీటీసీ సభ్యులు షేక్ మస్తాన్ వలి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-మధిర



మధిర నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థిగా పాలడుగు భాస్కర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీఐటీయు అఖిల భారత కోశాధికారి మందడపు సాయిబాబు కోరారు. మంగళవారం మధిర బోడిపూడి భవన్ నందు జనరల్ బాడీ సమావేశాన్ని పట్టణ కార్యదర్శి మండవ ఫణీంద్ర కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు అఖిల భారత కోశాధికారి మందడపు సాయిబాబా హాజరై ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో సీపీఐ(ఎం) బలమేంటో చూపాలని, పలుచోట్ల పార్టీ అభ్యర్థులను ప్రకటించినట్లు తెలిపారు. 10వ తేదీన పాలడుగు నామినేషన్ వేయనున్నారని, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు, కార్యదర్శి మండల కార్యదర్శి మందా సైదులు, మండవ పణీంద్రకుమారి, సిఐటియు నాయకులు పడకండి మురళి, మధు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, రామ నరసయ్య, తేలప్రోలు రాధాకృష్ణ, విల్సన్, వాసిరెడ్డి సుందరయ్య, ఆంజనేయులు, నరసింహారావు, మీరా ఖాన్, సాంబశివరావు, ఫాతిమా, విజయ్, రామ కిషోర్ పాల్గొన్నారు.

పాలడుగు విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

ముదిగొండ : మండల పరిధిలో మల్లన్నపాలెం గ్రామంలో సిపిఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) మండల నాయకులు టిఎస్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈనెల 10న మధిరలో పాలడుగు భాస్కర్ నామినేషన్ కార్యక్రమానికి గ్రామం నుండి భారీ సంఖ్యలో తరలి రావాలన్నారు. బహిరంగసభను జయప్రదం చేయాలని టీఎస్ కళ్యాణ్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి పరిటాల చుక్కయ్య, నాయకులు కోలేటి వెంకటేశ్వర్లు, తోట వీరబాబు, తోట నాగేశ్వరరావు, ఉపేందర్, పరిటాల శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాలడుగు భాస్కర్‌కు మద్దతు

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గ సిపిఐ(ఎం) అభ్యర్థిగా సిఐటియు కార్మికోద్యమ నాయకులు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్‌కు ముదిగొండ భవన నిర్మాణ కార్మిక సంఘం, గ్రానైట్ పరిశ్రమల కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) సంపూర్ణ మద్దతు తెలుపుతూ మంగళవారం ప్రచారం నిర్వహించారు. కార్మిక నేత పాలడుగు భాస్కర్‌కు ఎన్నికల్లో ఓట్లేసి గెలిపించేందుకు కృషి చేస్తామని కార్మిక నాయకులు తెలిపారు. కార్మికుల సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే పరిష్కారానికి శ్రమిస్తున్న పాలడుగు భాస్కర్ విజయానికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఇరుకు నాగేశ్వరరావు, మండల కన్వీనర్ టిఎస్ కళ్యాణ్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి ఈశ్వరచారి, శెట్టిపోగు వెంకటేశ్వర్లు, నాయకులు తేరాల నాగేశ్వరరావు, బంక ఉపేందర్, ప్రభాకర్, ఉపేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- వైరా



వైరా నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాలోత్ రాందాస్ నాయక్‌ను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించగానే బీఆర్ఎస్ నాయకులు మూకుమ్మడిగా రాందాస్ నాయక్‌ను కలిసి సంఘీభావం తెలపటమేగాక మంగళవారం ఉదయం నుండి ప్రజలను కలుసుకోవటంలోనూ, దేవాలయాల్లో పూజల్లోనూ పాల్గొన్నారు. ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మదన్‌లాల్‌కు ముఖ్య అనుచరుడు అయిన సిరిపురం (కె జి) గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు మచ్చా వెంకటేశ్వరరావు (బుజ్జి) వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బిడి కె రత్నం, వైరా మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు రాయల రమేష్, గన్నవరం సర్పంచ్ వేమిరెడ్డి విజయలక్ష్మి, ఆమె భర్త వెంకట కోటారెడ్డి, గోవిందా పురం సర్పంచ్ బుద్దా సురేష్, కొండ కుడిమ గ్రామ సర్పంచ్ దొంతిబోయిన శ్రీనివాసరావులు పాల్గొనటం బిఆర్ఎస్ పార్టీకి షాక్ అని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్‌తో పాటు వీరంతా పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడు, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. రాందాస్ నాయక్ వెంట వైరా మునిసిపల్ 2వ వార్డు కౌన్సిలర్ బత్తుల గీతా, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, దాసరి దానేలు, బోళ్ళ గంగారాం, ఏదునూరి సీతారాములు, పమ్మి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నీకు ఓటేస్తే మంచి...లేదంటే దొంగ ఓటా

- మతి భ్రమించి మాట్లాడుతున్న తుమ్మల
- ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ

నవతెలంగాణ- ఖమ్మం



"నీకు ఓటు వేసినోడికే ఖమ్మంలో ఓటు ఉండాలా... వేరే వాడికి ఓటు ఉండొద్దా" అని ఖమ్మం బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మంగళ వారం ఖమ్మంలోని 12, 13వ డివిజన్ శ్రీనగర్ కాలనీలో రాయల శేషగిరిరావు, జక్కంపూడి వీరభద్రం, నలజాల రవి అధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నీకు ఓటు వేస్తే అది మంచి ఓటు.. వెయ్యకుంటే అది దొంగ ఓటా" అంటూ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ, చిరుమామిళ్ళ లక్ష్మీ నాగేశ్వరరావు, మారగాని సుదర్శన్, రామారావు పాల్గొన్నారు.

ఖమ్మంకార్పొరేషన్ : ఖమ్మం నగరంలోని స్టేషన్ రోడ్‌లో ఆక్స్‌ఫర్డ్ స్కూల్ యాజమాన్యం మతిన్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొన్నారు.కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల మేనేజ్మెంట్, అధ్యక్షుడు రాం చందర్, గొల్లపూడి రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం : ఖమ్మంనగరం 51, 52వ డివిజన్‌లో నాయిబ్రాహ్మణ సంఘం అధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు నంజ్యాల నర్సింహారావు, ఎం. హరినాథ్, దోమకొండ నాగేశ్వరరావు, అలాటి వెంకట అప్పయ్య అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. 44వ డివిజన్ నందు ఖమ్మం జిల్లా ఫ్లవర్స్ మర్చంట్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలోనూ పువ్వాడ అజయ్ పాల్గొన్నారు. ఈ సమావేశాల్లో కార్పొరేటర్లు శీలంశెట్టి రమా వీరభద్రం, బుర్రి వెంకట్ కుమార్, పొన్నం వెంకటేశ్వర్లు, సూత్రాల శ్రీనివాస్, తిరుమల రావు, జక్కుల లక్ష్మయ్య, పిన్ని కోటేశ్వర రావు, పల్లా రాజశేఖరావు, 44వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకట రమణ, తాజ్‌ఉద్దీన, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి జాని, తిరుమల రావు, శ్రీనివాస్ నాయక్, ఫ్లవర్స్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు మైముద్, సర్దార్, మోయిన్, ఖాజా, ఇంతియాజ్, బాబా, రంజాన్ అలీ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌కు రాజీనామా...బిఆర్ఎస్‌లో చేరికలు

ఖమ్మంకార్పొరేషన్ : ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 42వ డివిజన్ నుండి 40 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి డివిజన్ నాయకులు, పాన్‌షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు మోసిన్, కాఫీల్, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఖమర్, ఆఫ్రోజ్ అధ్వర్యంలో మంత్రి తనయుడు డాక్టర్ పువ్వాడ నయన్ రాజ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు.

వలస ఆదివాసీల హక్కుల కోసం పోరాడుతాం

- సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి
- కారం పుల్లయ్య గెలుపు కోసం పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం

నవతెలంగాణ-చర్ల



వలస ఆదివాసీల హక్కుల కోసం పోరాడుతామని, సీపీఐ(ఎం) అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి వలస ఆదివాసీలకు విజ్ఞప్తి చేశారు. సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్యకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేయాలని అభ్యర్థిస్తూ బక్కచింతలపాడు ఆదివాసి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మాచారి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఇక్కడ స్థిర నివాసాలు ఏర్పరచుకొని జీవనం సాగిస్తున్న వలస ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, వారికి ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని, విద్య, వైద్యం, వ్యవసాయ అభివృద్ధి తదితర సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల సంక్షేమానికి అభివృద్ధికి సీపీఐ(ఎం) కట్టుబడి ఉందని, తాము గెలిస్తే అసెంబ్లీ వేదికగా వలస ఆదివాసీల సమస్యలపై ప్రభుత్వంపై పోరాడుతామని పేర్కొన్నారు. పులిగుండాల, కుర్నపల్లి ఎర్రబూరు, గ్రామాలలో ఇంటింటి ప్రచారంతో పాటు సభలు సమావేశాలు నిర్వహించారు. ఈ సభల్లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, పార్టీ మండల కార్యదర్శి కారం నరేష్ మాట్లాడారు. అమ్ముడు పోయే వారిని కాకుండా ఆదివాసీల హక్కుల కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 30 వేల ఎకరాల పోడు భూములు పంచి వాటికి హక్కు పత్రాలు సాధించిన ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అని గుర్తు చేశారు. కొత్తపల్లి, ఆనంద కాలనీ గ్రామాల్లో పార్టీ మండల కమిటీ సభ్యులు మచ్చ రామారావు, పామర్ బాలాజీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పార్టీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా చర్ల మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవడం సాధ్యమవుతుందన్నారు. గుంపెనగుడం, కేశవాపురం గ్రామాలలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు పొడుపుగంటి సమ్మక్క, జిల్లా కమిటీ నాయకులు కొమరం కాంతారావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పూసుగుప్ప గ్రామంలో పార్టీ మండల నాయకులు దొడ్డి హరినాగ వర్మ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రామకృష్ణ తదితరులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామ గ్రామాన గ్రూప్ మీటింగులు జనరల్ బాడీలు ఇంటింటి ప్రచారాలు నిర్వహిస్తున్నారు. 8వ తేదీన సీపీఐ(ఎం) అభ్యర్థి నామినేషన్ సందర్భంగా భద్రాచలంలో భారీ ర్యాలీతో పాటు బహిరంగ సభ ఉంటుందని పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సీపీఐ(ఎం) నాయకులు వీరయ్య, మండల కమిటీ సభ్యులు శ్యామల వెంకటేశ్వర్లు, నాయకులు, తాటి కన్నారావు, కారం అయిత, కారం రాజు, కారం మంగయ్య, సోడి మంగయ్య, కుంజా రాజబాబు, ఇరపసత్యం, రమేష్, రామకృష్ణ, నాగేశ్వరరావు, గుండి చిన్నబి, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అధిష్టానం కండ్లు తెరవాలి

- గెలిచే సీటును పణంగా పెట్టారు
- సీపీఐకి కేటాయించడం దురదృష్టకరం
- బీసీ నాయకుడిగా సర్వేలన్నీ నాకే అనుకూలం
- ఐదేండ్లుగా పనిచేస్తున్న నా సంగతి ఏంటి
- ఇప్పటికైనా అధిష్టానం నాకు బీఫామ్ ఇవ్వాలి
- టీపీసీసీ జనరల్ సెక్రెటరీ కృష్ణ ఆవేదన

నవతెలంగాణ-పాల్వంచ



ఎప్పుడు పోలింగ్ జరుగుతుందా, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఎదురుచూస్తున్న కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ఏకపక్షంగా ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు మనోభావాలకు వ్యతిరేకంగా, కనీసం నాకు సమాచారం ఇవ్వకుండా కొత్తగూడెం సీటు సీపీఐకి కాంగ్రెస్ అధిష్టానం కేటాయించడం దురదృష్టకరమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ, కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ సీటును ఆశిస్తున్న ఎడవల్లి కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పాల్వంచలోని తన నివాసంలో కలవడానికి వచ్చిన కార్యకర్తలను ఓదార్చుతూ అనంతరం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని ఎడవల్లి కృష్ణకు సింపతి ఉందని గెలుస్తాడని సర్వేలను కూడా గమనంలోకి తీసుకోకుండా ఏకపక్షంగా అధిష్టానం ఈ నిర్ణయం తీసుకోవడం తీరని చెరగాతంగా మారిందన్నారు. నేను కూడా జీర్ణించుకోలేకపోతున్నానని అన్నారు. ఈ నియోజకవర్గంలో ప్రజలు, కార్యకర్తల సహకారం వల్ల 50 వేల సభ్యత్వం చేసి రూ.10లక్షలు పార్టీకి అందజేసి ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల్లోకి వెళ్లామని చెప్పారు. కచ్చితంగా కాంగ్రెస్ గెలిచే సీటును అన్యాయంగా సీపీఐకి కేటాయించడం తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజల మనోభావాలకు అనుగుణంగా చెప్తున్న అధిష్టానం ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. నేను బుధవారం నామినేషన్ వేయబోతున్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ఒక రిక్వెస్ట్ చేస్తున్నానని బీఫారం కాంగ్రెస్ పార్టీకి ఇవ్వాలని కోరుతున్నానని చెప్పారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి పొత్తులు విరమించుకొని వాళ్లకు ఎమ్మెల్సీ, ఓ రాజ్యసభను ఇచ్చి ఇక్కడ కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీకి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. నిన్న గాక మొన్న వచ్చిన వాళ్లకు కండువాలు కప్పి టికెట్ ఇస్తున్నారన్నారు. మరి ఐదు సంవత్సరాలుగా పనిచేసిన నా సంగతి ఏంటని ఆయన ప్రశ్నించారు. బీసీ నాయకుడుగా ఉన్న గుర్తించరా పీసీసీ నుంచి సమాచారం కూడా ఇవ్వలేదని ఇది చాలా బాధాకరమని అన్నారు. బీసీలు అంటే కాంగ్రెస్ పార్టీకి ఆదరణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే రోజుల్లో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఇదే సీపీఐ నాయకులు ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్‌కు వేస్తారని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు రంగారావు, గద్దల రమేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

అధిష్టానం టికెట్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు

- ఘన స్వాగతం పలికిన నేతలు, కార్యకర్తలు
- ప్రజల్ని మోసం చేసే పాలన సాగుతోంది కోరం కనకయ్య

నవతెలంగాణ-ఇల్లందు



కాంగ్రెస్ పార్టీ అధికార పూర్వకంగా కోరం కనకయ్యకు అసెంబ్లీ టికెట్ ప్రకటించింది. ఈ సందర్భంగా మంగళవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు ప్రస్తుత జిల్లా పరిషత్ చైర్మెన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించిన తర్వాత మొదటిసారిగా పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చారు. వారికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. మహిళా కాంగ్రెస్ నాయకులు కోరంకు శాలువా కప్పి పూలదండతో సత్కరించారు. అంతకుముందు బాణాసంచా పేల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, అందరి అభిమానం చూస్తా ఉంటే ఖచ్చితంగా మీరంతా నా వెనక ఉన్నారనే నమ్మకంతో నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని విశ్వాసం నాలో కలుగుతుందన్నారు. కేసీఆర్ 10 ఏండ్లలో చెప్పింది ఒక్కటి కూడా చేయలేదన్నారు. ప్రతి మాట అబద్ధాల మాటలే అన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి రాష్ట్రవ్యాప్తంగా ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దొడ్డ డేనియల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్‌కోరి తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- ప్రభుత్వ ఆసుపత్రిలో ధర్నా
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం ప్రభుత్వ అసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కసహాయ కార్యదర్శి డి.వీరన్న డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడారు. కొత్తగూడెం ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్‌లో ఉన్న రెండు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలన్నారు. గతంలో అనేక ధపాలుగా విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు నవీన్, గంగా, రమేష్, రాము, జయమ్మ, నరసమ్మ, మల్లేశ్వరి, కుమారి, వీరస్వామి, విజయ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించిన రేగా

నవతెలంగాణ-బూర్గంపాడు

బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో ఈనెల 13వ తేదీన బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహణ ఏర్పాట్లను విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు పరిశీలించారు. మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి తానే స్వయంగా దగ్గరుండి పనులలో నిమగ్నమై వారికి పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ ప్రజా ఆశీర్వాద సభకు ప్రజాప్రతి నిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని రేగా కాంతారావు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, జిల్లా పార్టీ నాయకులు కామిరెడ్డి రామ కొండారెడ్డి ,మండల పార్టీ నాయకులు చిన్నప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పించాలి

- పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన సెక్టోరియల్ అధికారి జి.రేవతి

నవతెలంగాణ-చంద్రుగొండ



ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని సెక్టోరియల్ అధికారి జి.రేవతి అన్నారు. మంగళవారం బాల్య తండా, తుంగారం, పోకలగూడెం తదితర గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. అనంతరం అక్కడే ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్తు లైట్లు, మంచినీరు, అలాగే టాయిలెట్లు మరుగుదొడ్లను, ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు రమేష్, శైలజ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కూనంనేని నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలిరావాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా

నవతెలంగాణ-కొత్తగూడెం

సీపీఐ కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా కూనంనేని సాంబశివరావు బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా తెలిపారు. మంగళవారం ప్రకటన విడుదల చేశారు. అవినీతి, కుటుంబ పాలనను గద్దెదించే ఆవశ్యకత రాష్ట్రంలో ఏర్పడిందని, మతోన్మాద బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని, ఆ పార్టీకి రాష్ట్రంలో ఉనికి లేదన్నారు. నామినేషన్ కార్యక్రమానికి సీపీఐని బల పరుస్తున్న రాజకీయ పార్టీ నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు.

కుంజా బొజ్జి, సున్నం రాజయ్యల

రాజకీయ వారసుడు పుల్లయ్య

పోలవరం వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర



నవతెలంగాణ-దుమ్ముగూడెం

ఒకప్పుడు సీపీఐ(ఎం) పార్టీకి కంచుకోటగా ఉన్న భద్రాచలం అసెంబ్లీ స్థానం నుండి అమరజీవులు మాజీ ఎమ్మెల్యేలు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యల రాజకీయ వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న కారం పుల్లయ్య ఈ నెల 30 తేదీన జరగున్న అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ స్థానం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా నేడు నామినేషన్ దాఖలు చేయనున్నారు. దుమ్ముగూడెం మండలంలోని మారాయిగూడెం గ్రామానికి చెందిన కారం పుల్లయ్య డివిజన్ వ్యాప్తంగా జరిగిన అనేక ఉద్యమాల్లో ముందుండి పోరాటాలు నిర్వహించారు. ప్రస్తుతం పార్టీ మండల కార్యదర్శిగా నియోకవర్గ కో కన్వీర్‌గా పార్టీ భాద్యతలో పాటు గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్వదర్శిగా కొనసాగుతున్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రస్తుతం పార్టీలో పూర్తి కాలపు కార్యకర్తగా కొనసాగుతున్న కారం పుల్లయ్య నీతి నిబద్దతను గుర్తించి రాష్ట్ర పార్టీ అతి చిన్న వయస్సులోనే ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించింది.

రాజకీయ నేపథ్యం : కారం పుల్లయ్య కుటుంబం మొదటి నుండి సీపీఐ(ఎం) మదద్దతుగా కొనసాగేవారు. 2002లో పార్టీ చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితుడై క్రీయాశీలక సభ్యత్వం తీసుకున్నాడు. నాటి నుండి మారాయిగూడెం, తునికి చెరువు ప్రాంతంలో ఆనాడు సీపీఐ(ఎం) ఎమ్మెల్యేగా ఉన్న సున్నం రాజయ్య చేపట్టిన పోడు భూముల ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నాడు. ఆనాటి నుండి పార్టీతో పాటు ప్రజా సంఘాల్లో వివిద హెూదాలో పని చేశాడు.

ప్రజా సంఘాల్లో : 2002లో డీవైఎఫ్ఐ మండల కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. 2004లో ప్రజా నాట్యమండలి మండల భాద్యతలు తీసుకుని ఎంతో మంది కళాకారులను తయారుచేశారు. 2007లో వ్యవశాయ కార్మిక సంఘం దుమ్ముగూడెం మండల కార్యదర్శిగా పని చేశారు. ప్రస్తుతం కారం పుల్లయ్య గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా భాద్యతల్లో ఉన్నారు.

పార్టీలో : ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 2010 జరిగిన డివిజన్ మహాసభలో డివిజన్ కమిటీ సభ్యుడిగా కొనసాగాడు. 2014లో పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులుగా, 2017లో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా, ప్రస్తుతం మండల కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా, భద్రాచలం నియోజకవర్గ కో కన్వీనర్‌గా కొనసాగుతున్నాడు.

పాల్గొన్న పోరాటాలు : ఆనాడు సున్నం రాజయ్య నాయకత్వంలో చేపట్టిన పోడు భూముల పోరాటంతో పాటు డివిజన్ వ్యాప్తంగా సాగిన పోడు భూముల పోరాటంలో ప్రముఖంగా పాల్గొన్నాడు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించాలని సాగిన పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొని జైలు నిర్బంధాన్ని ఎదుర్కొన్నాడు. అటవీ హక్కుల చట్టం కోసం జరిగిన పోరాటంలో నాయకత్వం వహించాడు. గోదావరి వరద ముంపు భాదితుల సమస్యలపై 2023లో భద్రాచలంలో జరిగిన పాదయాత్రకు నాయకత్వం వహించాడు. గోదావరి వరదల సమయంలో నష్టపోయిన భాధితులకు పార్టీ సహకారంతో అండగా ఉండడంతో పాటు 2022లో గోదావరి ముంపు గ్రామాల ప్రజలకు పార్టీ కార్యాలయంలో పునరావాసా కేంద్రం ఏర్పాటు చేసి సుమారు నెల రోజుల పాటు యలమంచి సీతారామయ్య ట్రస్టు ఆద్వర్యంలో అందించారు.

దీంతో పాటు కరోనా సమయంలో ప్రజలకు అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన శైలిలో పరిష్కారం మార్గం చూపేవాడు. ప్రజా సమస్యల పట్ల అవగాహనతో పాటు గిరిజన, గిరిజనేతరులతో మంచి సంబందాలు కలిగిన కారం పుల్లయ్యను చట్ట సభలకు పంపితే ఈ ప్రాంత సమస్యలను చట్ట సభల్లో లేవనెత్తి భద్రాద్రి అభివృద్ధికి కృషి చేస్తాడు అనడంలో అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు.



అవకాశవాద డబ్బు రాజకీయాలను తిప్పికొట్టాలి

- ప్రచారంలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి

నవతెలంగాణ-కొత్తగూడెం

అవకాశవాద డబ్బు రాజకీయాలను నియోజకవర్గ ఓటర్లు తిప్పికొట్టాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ కోరారు. మంగళవారం మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 12, 23, 24వ వార్డులలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి వాటి పరిష్కారం కోసం నిరంతరం బీఎస్పీ ఉద్యమించిందని తెలిపారు. స్వచ్ఛమైన రాజకీయాలను స్వాగతించేలా ఏనుగు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు మల్లికార్జున్ రావు, సాయి, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, రాజేందర్, ఏడెల్లి మర్థమ్మ తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ రావడం సంతోషాన్నిచ్చింది

నవతెలంగాణ-జూలూరుపాడు



డాక్టరేట్ రావడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్ఎం మద్దిశెట్టి వెంకటేశ్వరరావు తెలిపారు. నవంబర్ 3న న్యూఢిల్లీ ఫరీదాబాద్‌లోని మ్యాజిక్, ఆర్ట్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలు రంగాల్లో ప్రముఖులకు గౌరవ డాక్టరేట్లు అందజేశారు. అందులో భాగంగా వెంకటేశ్వరరావుకు ముఖ్య అతిథులు డాక్టర్ గణగళ్ల విజయ్ కుమార్, బాలీవుడ్ చిత్ర దర్శకుడు మనోజ్ కుమార్ భాటియా డాక్టరేట్ అదించారు. కాగా, వెంకటేశ్వరరావు విలేకరులకు వివరాలు వెల్లడించారు.

ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తాం

- కనకయ్యకు కేటాయించినందుకు ధన్యవాదాలు
- రాష్ట్ర ప్రచార కమిటీ కో-చైర్మెన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-ఇల్లందు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సోనియా, రాహుల్ గాంధీలు ప్రకటించినట్టు 6 గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని రాష్ట్ర ప్రచార కమిటీ కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. మండలంలోని రాగబోయిన గూడెం వద్దగల వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ వద్ద మంగళవారం మండల అధ్యక్షుడు పులి సైదులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికల కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్, ఎన్డీ పార్టీల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆపార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో-చైర్మన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జెడ్పీ చైర్మెన్ కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణలు పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్, ఎన్డీ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన అందరికీ మనుసుపూర్తిగా స్వాగతం పలుకుతున్నామన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే హరిప్రియ, హరిసింగ్‌లు ఇద్దరూ ఎమ్మెల్యేలు ఉంటారని, అదే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కోరం కనకయ్య ఒక్కడే ఎమ్మెల్యేగా ఉంటాడని అన్నారు. ఇల్లందు అసెంబ్లీ టికెట్ కనకయ్యకు కేటాయించినందుకు ఏఐసీసీ పెద్దలకు, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రజా ప్రతినిధులు వీరే

కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ధనియాలపాడు సర్పంచ్ నునవాత్ తిరుపతి, (బీఆర్ఎస్‌పార్టీ), రాగబోయిన గూడెం సర్పంచ్ కునుసోత్ జానకి, ఆమె కుమారుడు మాజీ సర్పంచ్ కునుసోత్ రాము, న్యూ డెమోక్రసీ పార్టీ, నలుగురు వార్డు సభ్యులు బొల్లి నర్సమ్మ, నారాయణ పురం, 1వ వార్డ్, జోగా కృష్ణ నారాయణ పురం, బీఆర్ఎస్ పార్టీ, 2వ వార్డ్, మోగిలి నరేష్ కొత్తగుంపు, న్యూ డెమోక్రసీ పార్టీ, జెజ్జాల లక్ష్మి, 5 వార్డ్, పార్టీ వారితో పాటుగా 500 మందికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ

నవతెలంగాణ-చంద్రుగొండ

మండలంలోని తిప్పనపల్లి మాజీ ఎంపీటీసీ సయ్యద్ సైదా బీఆర్ఎస్ పార్టీని వీడి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. త్వరలో తన అనుచరులతో భారీ చేరికలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, సారేపల్లి శేఖర్, బొజ్జ నాయక్, తిప్పనపల్లి ఉప సర్పంచ్ ధారావత్ రామారావు తదితరులు పాల్గొన్నారు.



54వ రక్షణ వారోత్సవాలు

నవతెలంగాణ-మణుగూరు

మణుగూరు సింగరేణి ఏరియాలో 54వ రక్షణ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. మంగళవారం మణుగూరు ఏరియా కెసిహెచ్‌సి నందు నిర్వహించిన వారోత్సవాల సందర్భంగా జీఎం కన్వీనర్ సి.రఘురామరెడ్డి, జీఎం కార్పొరేట్ రీజియన్ వారి పరిశీలన బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రక్షణ తనిఖీ బృందం గని నుండి బెల్ట్ ద్వారా కేసీహెచ్‌పీకి బొగ్గు రవాణా జరుగుతున్న తీరును అలాగే బంకర్‌ల ద్వారా లారీలకు రైల్వే వ్యాగన్లకు జరుగుతున్న బొగ్గు లోడింగ్ ప్రక్రియ రక్షణ పద్ధతిలో జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం అండ్ కన్వీనర్ వై.రఘురామిరెడ్డి ఏసీహెచ్‌పీ అధికారులతో సింగరేణి ప్రమాదాలు ఎలాంటి ఆటంకం కలగకుండా యంత్రాలు పనితీరును అనుక్షణం పర్యావేశిస్తూ ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాంగణంలోని రక్షణ పథకాన్ని అతిథులు ఆహ్వానితులు ఆవిష్కరించారు. అనంతరం అందరితో సామూహిక రక్షణ, పర్యావరణ పద్ధతి చేపించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కృష్ణయ్య, నర్సిరెడ్డి, ఏరియా అధికారి వెంకటరమణ, డీజీఎం మధన్ నాయక్, రాంబాబు, మేనేజర్ పీకే ఓసీ తనిఖీ బృందం సభ్యులు నరేంద్ర కుమార్, సివి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

9న మండల సదస్సు

నవతెలంగాణ-టేకులపల్లి

శాసనసభ ఎన్నికలలో ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేస్తున్న న్యూడెమోక్రసీల అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ కృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ టేకులపల్లిలో 9వ తేదీన మండల ఎన్నికల సదస్సు నిర్వహిస్తున్నట్లు మంగళవారం నాయకులు తెలిపారు. ఈ సదస్సును జయప్రదం చేయాలని అసెంబ్లీ నియోజకవర్గ కో.కన్వీనర్ జే.సీతారామయ్య మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో రెండు పార్టీల ఉమ్మడి సమావేశం డి.ప్రసాద్, నర్సింగుల అధ్యక్షతన జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు కల్తీ వెంకటేశ్వర్లు, నోముల భానుచందర్, భూక్య హారిజ, ఎల్.విశ్వనాథం, ఎండి రాసుద్దిన్, బి.రామ్ సింగ్, వెంకన్న, రామస్వామి, సతీష్ ఏ.సాంబ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు దీపావళి బోనస్ చెల్లించాలి

నవతెలంగాణ-మణుగూరు



సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు కూడా పీఎల్ఆర్ దీపావళి బోనస్ చెల్లించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ ఏరియా అధ్యక్షులు ఏ.మంగీలాల్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను, సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సింగరేణి కాంటాక్ట్ కార్మికులతో కలిసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధిస్తే సింగరేణి కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని నమ్మ పలికిన కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదన్నారు. హై పవర్ కమిటీ వేతనాలు ఊసే లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.రవికుమార్, జి.నాగేశ్వరరావు, కే.గురుమూర్తి, కే.నాగేశ్వరరావు, వెంకట్ నారాయణ, శంకర్ నాయక్, ఐ.గోపి, యు.శివరామకృష్ణ, జి.శ్రీనివాస్, కే.నాగరాజు, టి.రామకృష్ణ, ఎం.భావ్ సింగ్, ఎం.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధిష్టాన నిర్ణయాన్ని స్వాగతిస్తాం

నవతెలంగాణ-చంద్రుగొండ



కాంగ్రెస్ అధిష్టాన నిర్ణయాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారే ఆదినారాయణ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ కలిసి కొత్త, పాత, అనే భేదం లేకుండా పనిచేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు అంకిరెడ్డి యిపొష్టారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. జారే ఆదినారాయణ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దారం గోవిందరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు సారేపల్లి శేఖర్, సురేష్, గానుగ పాడు సొసైటీ చైర్మెన్ చెవుల చంద్రరావు, బొజ్జ నాయక్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఓటు ఎంతో విలువైనది : డీఐఈఓ

నవతెలంగాణ-ములకలపల్లి

యువతతో పాటు ప్రతి ఒక్కరికీ ఓటు ఎంతో విలువైనదని, ఓటే వజ్రాయుధమని జిల్లా ఇంటర్మీడియట్ విద్యార్థి (డీఐఈవో) బి.సులోచనారాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఓటుపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 నిండిన వారికి ఓటు హక్కును ఎన్నికల సంఘం కల్పిస్తుందని, ఎలా వినియోగించుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చంద్రుగొండ తహశీల్దార్ నదియా సుల్తానా మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా న్యాయబద్ధంగా తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మయ్య, ఏఎస్వో వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, అధ్యాపకులు రాణి, కుమార్, రామకృష్ణ, చంద్రమౌళి, సుచరిత, రంజిత్, కళాశాల సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీరాగాలో ఘనంగా 'సైన్స్- ఎక్స్‌పో-2023"

- **శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్ కరస్పాండెంట్ మల్లారపు వర ప్రసాద్**

నవతెలంగాణ-కొత్తగూడెం



"సైన్స్-ఎక్స్‌పో-2023" ద్వారా విద్యార్థులను సైంటిస్టులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్ కరస్పాండెంట్ మల్లారపు వర ప్రసాద్ తెలిపారు. కొత్తగూడెం మేదరబస్తీలోని శ్రీరాగా స్కూల్‌లో సైన్స్ ఎక్స్‌పో-2023.ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రాజెక్టులు పేరెంట్స్‌ను ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు దసరా హాలిడేస్‌లో విద్యార్థులకు హెూంవర్క్‌లుగా ఈ ప్రాజెక్టులను ప్రిపేర్ చేసుకొని రమ్మన్నారు. మొత్తం-92 ప్రాజెక్టు నమూనాలు విద్యార్థులు ప్రదర్శనలో ఉంచారు. ప్రాజెక్టులను పాఠశాలలోని తరగతి గదులలో ఏర్పాటు చేశారు. స్కూల్‌లోని నర్సరీ నుండి 10వ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో వచ్చి ప్రాజెక్టులను చూసి ఆనందించారు. ఈ ప్రాజెక్టులలో ఉత్తమమైన వాటికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి పొందిన ప్రాజెక్టు చంద్రయాన్-3-(అఖిల్, కళ్యాణ్ అండ్ హేమంత్) రెండవ బహుమతి కరెంటు ఉత్పత్తి కేంద్రం (మురళీధర్, శివశంకర్, చాణక్య గ్రూప్), మూడవ బహుమతి ప్రపంచ నమూనా పటం (గ్లోబ్) (ఇందు ప్రసన్న), 4వ బహుమతి భూకంపాలను గుర్తించే పరికరం (సాల్మన్), 5వ బహుమతి "కిరణజన్య సంయోగ క్రియ"-(షణ్ముఖ ప్రియ) వీరందరూ యాజమాన్యం చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్, కవితలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు, సంధ్య, యాస్మిన్, మాధవి, కీర్తి, శ్రీధర్, శ్రీలత, ప్రభాకర్, పూజిత, నాగమణి, అరుణ, సంధ్య నసీమ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జాతీయ స్థాయి కరాటే పోటీలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల ప్రతిభ

భద్రాచలం రూరల్ : ఖమ్మంలో 27వ జాతీయ స్థాయి కరాటే పోటీలలో భద్రాచలం లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలకు చెందిన మేడ రాజుల రంజిత్ కుమార్-దుర్గ దంపతుల కుమార్తె చిరు హాసిని 5వ తరగతి బంగారు పతకంతో పాటు గ్రీన్ బెల్ట్ సాధించారు. అలాగే ఈ దంపతులకు చెందిన పునీత్ కుమార్ 1వ తరగతి లిటిల్ ఫ్లవర్స్ పాటశాలకి చెందిన విద్యార్థికి తృతీయ బహుమతితో పాటు గ్రీన్ బెల్ట్ సాధించారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులను లిటిల్ ఫ్లవర్స్ యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థ డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు, రమేష్ బాబులు మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిగా రంగాలలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను కల్పిస్తున్నామని తెలియజేశారు. భవిష్యత్తులో ఈ విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల విద్యార్థులు సాధించిన విజయం పట్ల పట్టణ ప్రముఖులు విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

4.35 లక్షల విలువైన గంజాయి పట్టివేత

భద్రాచలం రూరల్ : 4.35లక్షల విలువైన గంజాయిని పట్టుకున్నట్టు పోలీసులు తెలిపారు. వారి వివరాల ప్రకారం...ఏఎస్పి పారితోష్ పంకజ్ ఉత్తర్వుల మేరకు మంగళవారం ఉదయం కూనవరం చెక్ పోస్ట్, భద్రాచలం వద్ద ఎస్సై విజయ లక్ష్మి ఎస్సై, పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా హైదరాబాద్‌కు చెందిన మామిండ్ల విజయ్ కుమార్, తుమ్మ కొమ్మ రాకేష్, తుమ్మ కుంట ప్రవీణ్‌లు హైదరాబాద్‌లో కూలి పనులు చేసుకుంటున్నారు.

వీరు మోటార్ సైకిల్ పై 16 కిలోల గంజాయిని ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులలోనీ సీలేరు పరిసర ప్రాంతాలలో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద కొనుగోలు చేసి హైదరాబాద్‌లో చిన్న చిన్న ప్యాకెట్లు చేసి అవసరమైన వ్యక్తులకు అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుపడ్డట్టు తెలిపారు. మోటార్ సైకిల్, సెల్ ఫోనును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. టౌన్ సీఐ నాగరాజు కేసు నమోదు చేసి ముగ్గురిని నిందితులను రిమాండ్‌కు తరలించారు.

దీపావళి బోనస్ అందడం పట్ల టీబీజీకేఎస్ హర్షం

నవతెలంగాణ-మణుగూరు

టీబీజీకేఎస్ చొరవతో సకాలంలో సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ అందించడం పట్ల మణుగూరు టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు ఊకంటి ప్రభాకర్ రావు హర్ష వ్యక్తం చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాంటి ఎలక్షన్ కోడ్ నిబంధనలు లేకుండా కార్మికులకు అందించాలని టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సింగరేణి యాజమాన్యంను కోరడంతో పండుగకు 05 రోజుల ముందుగానే కార్మికుల వారి వారి బ్యాంక్ ఖాతాల్లో యాజమాన్యం నగదును జమ చేసినట్టు తెలిపారు.

కార్మిక వర్గానికి పీఎల్ఆర్ బోనస్ ఇప్పించడానికి కృషి చేసిన కల్వకుంట్ల కవిత, రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, సింగరేణి యాజమాన్యంకు టీబీజీకేఎస్ తరుపున శుభాకాంక్షలు, దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవుఫ్, నాయకులు వీర భద్రయ్య, కాపా శివాజి, యస్‌వి యస్‌యన్ వర్మ, సిహెచ్ వెంకటేశ్వర రెడ్డి, కృష్ణ, అశోక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వెయ్యండి

- **మున్సిపల్ వార్డుల్లో హరిప్రియ ప్రచారం**

నవతెలంగాణ-ఇల్లందు



నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించడానికి కారు గుర్తుకు ఓటు వెయ్యాలని బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న హరిప్రియ కోరారు. మున్సిపాలిటీలోని 21, 20, 19, వార్డ్‌లలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీకి, పట్టణ ప్రజలకు గత 5 ఏళ్లుగా అందించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ మళ్ళీ అధికారంలోకి వచ్చాక చేపట్టే కార్యక్రమాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

10 లీటర్ల నాటు సారా పట్టివేత

దుమ్ముగూడెం : మోటార్ సైకిల్ పై తరలిస్తున్న 10 లీటర్ల నాటు సారాయిని పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మంగళవారం సాయంత్రం 6 గంటల సమయంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, స్టేషన్ సిబ్బంది కలిసి ధబ్బనుతల గ్రామ శివారులో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్ మీద వెళుతూ పోలీస్ వారిని చూసి కంగారు పడుతూ కనిపించాడు. పోలీసులు అట్టి వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా అతని వద్ద 10 లీటర్ల నాటు సారాయి ఉంది. సారాయితో పాటు, రవాణాకు ఉపయోగించిన ద్విచక్ర వాహనమును స్వాధీనం చేసుకుని నిందితుడుని అదుపులోకి తీసుకుని విచారించారు. తాటివారిగూడెం గ్రామంకు చెందిన తుర్రం చిన్నాబ్బి అని తెలిపాడు. ఇట్టి నాటు సారాయిని చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కువ ధరకు అమ్ముతున్నానని చెప్పగా అతని వద్ద నుండి నాటు సారాయిని, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకొని, అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తీసుకురాగా ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం

నవతెలంగాణ-మణుగూరు

ఆకలితో అలమటిస్తున్న అనాధలు, పేదవారికి దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యం అన్నదానం చేస్తున్న చైర్‌పర్సన్ గంటా రాధా సేవలను పలువురు ప్రముఖులు ప్రశంసించారు. మంగళవారం ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ బుడగం రామకృష్ణ ఆర్థిక సహాయంతో ఆహార పొట్లాలను తయారు చేయించి ఆకలితో ఉన్నవారికి అందించినట్టు తెలిపారు. డాక్టర్ బుడగం రామకృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మణుగూరు మున్సిపాలిటీ, పట్టణంలోని ప్రధాన కూడలిలోనీ అభాగ్యులు అనాధలు ఆకలితో అలమటిస్తున్న వృద్ధుల ఆకలి తీర్చారు. ప్రధానంగా సమితి సింగారంలోని అమ్మానాన్నల వృద్ధాశ్రమం వృద్ధులతో కలిపి మొత్తం 150 మందికి ఆహార పొట్లాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా వెంకటపతి రాజు, నరేష్

నవతెలంగాణ-పాల్వంచ

పాల్వంచ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా మండల కమిటీ సభ్యులు అధ్యక్షులు శ్రీనాథరాజు, వెంకటపతి రాజు, ప్రధాన కార్యదర్శి నామా నరేష్, కోశాధికారి పాలాది అప్పారావు, ఇంజమూరి వీరభద్రం, నాగరాజు, సూర్యనారాయణ, వల్లకాటి శ్రీరామకృష్ణ, వందనా స్టూడియో రాము, గడ్డం అజయ్, కొర్సా వీరబాబు, బి.కుమార్, రాణి మిక్సింగ్ రాజారావు, రఫీ మంగళవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు మైలవరపు రామకృష్ణ, జిల్లా గౌరవాధ్యక్షులు మారుతి ప్రకాష్, జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి, జిల్లా ట్రెజరర్ అనిల్, జిల్లా కన్వీనర్ పంపన రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, బూర్గంపాడు మండలం నుండి దాసరి బాలకృష్ణ, భద్రాచలం నుండి శోభన్ బాబు, మోహన్, జానీ, పాల్వంచ మండల సీనియర్ ఫోటోగ్రాఫర్స్ ఎస్.కే.సుభాని, జ్యోతి స్టూడియో సుధాకర్, కోటి రెడ్డి, రేపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటేలో పతకాలు సాధించిన భద్రాద్రి క్రీడాకారులు

నవతెలంగాణ-కొత్తగూడెం

ఖమ్మంలో ఈ నెల 5వ తేదీన జరిగిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో జిల్లాకు చెందిన పలువురు బాల, కటాస్ విభాగంలో వివిధ క్యాటగిల్లో జరిగిన పోటీల్లో జాతీయ స్థాయిలో అనేక రాష్ట్రాల నుంచి పాల్గొన్న క్రీడాకారులతో తలపడి అత్యంత ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో సత్తా చాటి ఎంఏ. సనా, బంగారు పతకం, ఎంఎ.అయాన్ బంగారు పతకం, కె.లికిత్ బంగారు పతకం, సి.హెచ్ విజయ్ బంగారు పతకం, ఎల్.హర్షిత్ వెండి పతకం, సి.హెచ్ అజయ్ వెండి పతకాలు గెలుపొంది ఛాంపియన్షిప్ కైవసం చేసుకుని జిల్లా ఖ్యాతిని చాటారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రముఖ సినీ హీరో, సీనియర్ కరాటే మాస్టర్ సుమన్ చేతుల మీదుగా పతకాలను అందజేశారు.


ఈ సందర్భంగా కోచ్ పెదపాటి నిహారిక ను శ్రీ సుమన్ అభినందించారు. జాతీయ స్థాయిలో పతకాలు గెలుపొందిన బాల, బాలికలను మాజీ అంతర్జాతీయ కరాటే క్రీడాకారుడు, భద్రాద్రి కుంగ్ ఫూ-కరాటే అకాడమీ చైర్మన్ పి.కాశీ హుస్సేన్, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఐ.ఆదినారాయణ, జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇ.మొగిలి, పలువురు మాస్టర్లు హర్షం వ్యక్తం చేశారు.

రెండు నామినేషన్లు దాఖలు

మణుగూరు పినపాక నియోజకవర్గం శాసనసభ నియోజకవర్గానికి మంగళవారం ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు పినపాక నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్ తెలిపారు. మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో న్యూ డెమోక్రసీ పార్టీ తరపున ఈసం కృష్ణ, గుండాల గ్రామం స్వతంత్ర అభ్యర్థి పూనం రంగయ్య నామినేషన్ దాఖలు చేసినట్టు తెలిపారు.

108లో ప్రసవం...తల్లి, శిశువు క్షేమం

నవతెలంగాణ-టేకులపల్లి



పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను 108 అంబులెన్స్‌లో దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రసవించిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. అంబులెన్స్ ఈఎంటీ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బర్లగూడెం గ్రామానికి చెందిన పూణెం శైలజ (23) మంగళవారం ఉదయం పురిటి నొప్పులు వస్తుండడంతో 108కు సమాచారం అందించినట్లు తెలిపారు. వెంటనే అక్కడికి చేరుకున్న సిబ్బంది ఆమెను సులానగర్ వైద్యశాలకు తరలించగా, అక్కడినుండి కొత్తగూడెం దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలోని దవాఖానా సమీపంలోకి రాగానే నొప్పులు ఎక్కువవ్వడంతో ఈఎంటీ, డ్రైవర్ రామారావు సహకారంతో సుఖ ప్రసవం చేసినట్లు తెలిపారు. తల్లీ బిడ్డలు క్షేమంగా ఉన్నారని, మెరుగైన వైద్యం కోసం దవాఖానకు తరలించినట్లు తెలిపారు.

సీపీఐ(ఎం) అభ్యర్థిగా నేడు మాచర్ల భారతి నామినేషన్

నవతెలంగాణ-సత్తుపల్లి



సత్తుపల్లిలో బుధవారం సీపీఐ(ఎం) నియోజకవర్గస్థాయి సమావేశం జరగనుంది. సత్తుపల్లి అసెంబ్లీ అభ్యర్థిగా మాచర్ల భారతి నామినేషన్ వేస్తున్న సందర్భంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ సీపీఐ(ఎం) నాయకులు తెలిపారు. సిద్దారం రోడ్డులోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాలులో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు అధ్యక్షతన ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు బుగ్గవీటి సరళ, రాష్ట్ర నాయకులు మన్నేపల్లి సుబ్బారావు, జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేశ్, సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, జిల్లా నాయకులు జాజిరి శ్రీనివాస్, చలమాల విఠల్‌రావు, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, తల్లాడ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, సత్తుపల్లి పట్టణ కార్యదర్శి రావుల రాజబాబు, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు మండలాల కార్యదర్శులు అర్వపల్లి జగన్మోహనరావు, గాయం తిరుపతిరావు, మాదాల వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు తన్నీరు కృష్ణార్జునరావు పాల్గొంటారని సీపీఐ(ఎం) నాయకులు తెలిపారు.

నేడు కారం పుల్లయ్య నామినేషన్

హాజరు కానున్న బివి రాఘవులు, తమ్మినేని

నవతెలంగాణ-దుమ్ముగూడెం

భద్రాచలం అసెంబ్లీ స్థానం నుండి సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉద్యమాల ఆదివాసీ యువ కిషోరం కారం పుల్లయ్య నేడు నామినేషన్ దాఖలు వేయనున్నాడు. పుల్లయ్య నామినేషన్ కార్యక్రమానికి సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపి మిడియం బాబురావు, సీపీఐ(ఎం) జాతీయ నాయకులు బి.వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ హాజరు కానున్నట్లు పార్టీ భద్రాచలం నియోక వర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. నామినేషన్‌కు ముందు పట్టణంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుందన్నారు. అనంతర బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

రేణుక, తుమ్మల, పొంగులేటికి మట్టా కృతజ్ఞతలు

నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ రాగమయి దయానంద్ పేరు ఖరారైన నేపథ్యంలో డాక్టర్ మట్టా దయానంద్ రాగమయి దంపతులు ఏఐసీసీ, టీపీసీసీ అగ్ర నేతలకు ధన్యవాదాలు తెలిపారు. తమ పేరు ఖరారు కావడానికి కృషిన మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరిని మంగళవారం హైదరాబాద్‌లో డాక్టర్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రేణకాచౌదరి డాక్టర్ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ సత్తుపల్లిలో కాంగ్రెస్ విజయం సాధించాలని కోరారు. అంతకు ముందుకు డాక్టర్ దంపతులు ఖమ్మంలో మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావును, మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని వారివారి కార్యాలయాల్లో కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ ఆశీర్వాదాలు తీసుకున్నారు. సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా అఖండ మెజారిటీతో విజయం సాధించాలని తుమ్మల, పొంగులేటి డాక్టర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

రూ.25 కోట్లతో మెగా ఆయిల్ ప్యాకింగ్ యూనిట్

పక్వానికి వచ్చిన గెలలనే సేకరించాలి

రైతులకు టీఎస్ ఆయిల్ ఫెడ్ చైర్మెన్ సూచన

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఫాం ఆయిల్ వినియోగదారుల భవిష్యత్ అవసరాల దృష్ట్యా రూ. 25 కోట్లతో హైద్రాబాద్‌లోని శివరాం పల్లిలో మెగా ఆయిల్ ప్యాకింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి తెలిపారు. సిద్దిపేటలో రిఫైనరీ యూనిట్ ఏర్పాటుపై రైతు సంఘం నేతలు ఆపోహపడొద్దని, రాష్ట్రానికి సిద్ధిపేట మధ్యస్థంగా ఉండటం వల్లనే అక్కడ యూనిట్ నిర్మిస్తున్నట్లు వివరించారు. మండలంలోని నారంవారిగూడెం సమీపంలోని ఆయిల్ఫెడ్ అతిధి గృహంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మరో రిఫైనరీ ఏర్పాటు చేయాల్సి వస్తే అశ్వారావుపేటలోనే నిర్మిస్తామని అన్నారు. ఆయిల్ఫెడ్ పరిధిలోని 8 జిల్లాల్లో 45 వేల ఎకరాల్లో నూతన ప్లాంటేషన్ లక్ష్యానికి గానూ ఇప్పటి వరకు 27 వేల ఎకరాల్లో సాగు విస్తరణను పూర్తి చేశామని, మిగతా లక్ష్యాన్ని వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. గత ఏడాది ఆయిల్ రికవరీ శాతం 19.32 ఉండగా ఈ ఏడాది ఆది 19.02 శాతానికి తగ్గిందని, ఇందుకు అత్యధిక ఉష్ణోగ్రతలు, అధిక వర్షాలు, పక్వానికి రాని గెలలను ఫ్యాక్టరీకి తరలించడం ప్రధాన కారణాలుగా వివరించారు. ఇందులో పరిశ్రమ పనితనం కానీ, అధికారుల వైఫల్యం ఏమీలేదని, ఆయిల్ రికవరీ శాతం పెంచుకోవటానికి పక్వానికి వచ్చిన గెలలును మాత్రమే ఫ్యాక్టరీకి తరలించాలని రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు. కొత్త ప్లాంటేషన్ లక్ష్యాలను నిర్దేశించుకుని ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటున్నామని అన్నారు. అందుబాటులోకి వస్తున్న దిగుబడులకు అనుగుణంగా అవసరమైన ప్రాంతాల్లో కొత్త ఫ్యాక్టరీల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామని తెలిపారు. ఆయన వెంట అశ్వారావుపేట, అప్పారావుపేట పరిశ్రమల మేనేజర్‌లు ఆకుల బాలక్రిష్ణ, కళ్యాణ్ గౌడ్‌లు ఉన్నారు.

కాంగ్రెస్‌లోకి మరో కార్పొరేటర్

తుమ్మల సమక్షంలో చేరిన విజయలక్ష్మి

నవతెలంగాణ- ఖమ్మం



ఖమ్మం 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల విజయలక్ష్మి, గజ్జల వెంకన్నలు మంగళవారం తుమ్మల క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అమిర్జహ, పట్టణ అధ్యక్షులు జావిద్, కమర్తపు మురళి, కొప్పెర ఉపేందర్, దొడ్డ నగేష్, మిక్కిలినేని మంజుల, మహిళా నాయకురాలు జ్యోతిర్మయి, పాకలపాటి విజయనిర్మల, దుద్దుకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కలిసి నడుద్దాం...బీఆర్‌ఎస్‌ను ఓడిద్దాం

- డిసెంబర్ 9న కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం..!
- పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-ఖమ్మం



ఖమ్మం రూరల్

కాంగ్రెస్, సీపీఐ నిర్ణయం మేరకు కలిసి నడుద్దామని, మాయల మరాఠీగా పేరొందిన కేసీఆర్‌ను ఓడిద్దామని మాజీ ఎంపి, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపు నిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలలో సీపీఐ, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. సీపీఐ పాలేరు నియోజకవర్గ సమావేశం మంగళవారం ఖమ్మం పార్టీ కార్యాలయంలో జరుగుతుండగా అక్కడకు చేరుకొని మద్దతు కోరారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయని, బీఆర్‌ఎస్‌ను తప్పక ఓడించాల్సిన పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీలో చేరి పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తున్నామన్నారు. సీపీఐ, కాంగ్రెస్ ఉమ్మడిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో ప్రతి నియోజకవర్గం, ప్రతి గ్రామంలోను ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకొని ఐక్యంగా ముందుకు పోవాలని పొంగులేటి కోరారు. కేసీఆర్ ధనబలంతో ముందుకొస్తున్నాడని, దానిని ఎదరించి నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచి పోటీచేస్తున్న నేపథ్యంలో ఆయన గెలుపు కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కొత్తగూడెంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉన్నదని, తొలుత తాను పోటీ చేయాలని భావించానని, జిల్లా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పాలేరుకు వచ్చానని ఆయన తెలిపారు. ఉమ్మడి అభ్యర్థిగా కొత్తగూడెం నుంచి సాంబశివరావు పోటీ చేయడం సంతోషకరమని, ఐక్యతను చాటి మొత్తం జిల్లాలోని 10 స్థానాలలో గెలిచి సీపీఐ, కాంగ్రెస్ సత్తాచాటాలని పొంగులేటి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని లక్ష్మినారాయణ, లేళ్ళ వెంకటరెడ్డి, సీపీఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, దండి సురేష్, మహ్మద్ మౌలానా, సిద్ధినేని కర్ణకుమార్, అజ్మీర రామ్మూర్తి, కర్నాటి బానుప్రసాద్, మిడికంటి వెంకటరెడ్డి, పుచ్చకాయల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని... ప్రజల ఆశీస్సులు... దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మంరూరల్, కూసుమంచి మండలాలకు చెందిన వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కూసుమంచి మండలం యర్రగడ్డ తండా సర్పంచ్ జర్పుల అనసూర్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జర్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో యర్రగడ్డ తండా గ్రామానికి చెందిన సుమారు 300 కుటుంబాలు కాంగ్రెస్‌లోకి చేరాయి. బోడియా తండా బాణోతు వెంకన్న ఆధ్వర్యంలో సుమారు 100 కుటుంబాలు చేరాయి. అదే విధంగా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ అయితగాని రామ్‌గోపాల్, జీళ్ల చెర్వు దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ ముద్రబోయిన సత్యనారాయణ, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ ముద్రబోయిన వెంకటనర్సయ్యతో పాటు మరికొన్ని కుటుంబాలు జిల్లా నాయకులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. గన్యా తండా నుంచి 20 కుటుంబాలు, మల్లేపల్లి గ్రామం నుంచి 20 కుటుంబాలు కూడా కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. ఖమ్మంరూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డు, 40వ డివిజన్‌లో నివసిస్తున్న సుమారు 100కు పైగా ఒరిస్సాకు చెందిన మైనారిటీ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. ముత్యాల సురేష్, గుమ్మళ్ల శ్రీనివాస్, ఒరిస్సా మైనారిటీ అధ్యక్షులు షేక్ షెరుద్దీన్, మగుబన్ బాయ్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. గొల్లగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు రాజశేఖర్ రెడ్డి, మల్లయ్య తదితరులు పొంగులేటి సమక్షంలో పార్టీ రూరల్ మండల అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరితో పాటు మరికొంతమంది కూడా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చేరిన వారందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, జొన్నలగడ్డ రవి, జూకూరి గోపాలరావు వెంకట్ రెడ్డి, యడవల్లి రామిరెడ్డి, బొల్లం సుధాకర్ రెడ్డి, సర్పంచ్ ఖాదర్ బాబు, సెట్రం నాయక్, ఖలీం, బాణోతు రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్ : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని చిత్తుగా ఓడించాలని కాంగ్రెస్ పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని గొల్లగూడెం, బారుగూడెం, అరేంపుల గ్రామాల్లో మంగళవారం పొంగులేటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, బండి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో దళితబంధు ఇచ్చే బాధ్యత నాది

పాలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ- నేలకొండపల్లి



నియోజకవర్గంలోని దళితులందరికీ దళిత బంధు ఇచ్చే బాధ్యత నాదని, కారు గుర్తుకు ఓటేసి ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పాలేరు బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని అనాసాగరం, సదాశివపురం, రామచంద్రపురం, సూర్దేపల్లి, పైనంపల్లి, భైరవునిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు డబ్బు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాలలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల సభలలో ఆయన మాట్లా డుతూ గత 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని, పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో ప్రజలు ఊహించని అభివృద్ధి ముఖ్య మంత్రి కేసీఆర్ సారథ్యంలో కొనసాగిం దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారమవతుందన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా నిలిచి అందరికీ స్ఫూర్తిగా నిలిచిందన్నారు. మరింత అభివృద్ధి కొనసాగాలంటే మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేయాలన్నారు. సదాశివపురం గ్రామంలో జరిగిన సభలో మాట్లాడుతూ గ్రామంలో మీరు ఏ పని అడిగినా కాదనకుండా చేశానన్నారు. తొలుత నేలకొండపల్లి మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన 21 కుటుంబాలు బిఆర్‌ఎస్ పార్టీలో చేరడంతో వారికి గులాబీ కండువాలను కప్పి ఆహ్వానిం చారు. కార్యక్ర మంలో పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి ఎన్నబోయిన శ్రీను, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖ మూరి సతీష్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గండు సతీష్, సర్పంచులు రాయ పూడి నవీన్, పాపినేని కరుణశ్రీ, యాతాకుల లక్ష్మి, తోళ్ళ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు షాక్...

బీఆర్‌ఎస్‌లోకి వంద కుటుంబాలు

తిరుమలాయపాలెం : మండల పరిధిలోని బీరోలు గ్రామానికి చెందిన వంద కుటుంబాలు కాంగ్రెస్ నుండి బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పాలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందాళ ఉపేందర్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధితో పాటు ఆయన వ్యక్తిగత సహాయ సహకారాలకు ఆకర్షితులమై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ గ్రామం నుండి త్వరలో మరిన్ని చేరికలు ఉన్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వంచర్ల సత్యనారాయణరెడ్డి, డాక్టర్ శ్రీధర్, కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపల్లి సత్తిరెడ్డి, కోట అశోక్‌రెడ్డి, బండారు దేవందర్‌రెడ్డి, కృపానందం తదితరులు పాల్గొన్నారు.

జారేకే టికెట్



రెబల్ బరిలో సున్నం నాగమణి?

చేయి విడిచి కారుక్కనున్న తాటి?

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

రాష్ట్రంలో అశ్వారావుపేట నియోజక వర్గానికి ఎప్పుడు ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది. రాష్ట్రంలో ఎ పార్టీ అధికారంలోకి వచ్చిన నియోజక వర్గంలో మాత్రం ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి విజయం సాధించడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈ సారి ఏమి జరుగుతుందో చూడాలి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మూడవ లిస్టు వరకు అశ్వారావుపేట శాసన సభ స్థానాన్ని ప్రకటించ లేదు. అంటే ఎంత ప్రత్యేక ఉందని సామాన్య ఓటర్లు ఎదురు చూపులు చూసారు. అలాగే ఉందని బరిలో వున్న ముగ్గురు ప్రధాన అభ్యర్థులు నిరూపించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మూడవ లిస్టులో పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గం నుండి పోటీ పడిన జారే ఆదినారాయణ పై చేయి సాధించి జారే పేరు మూడవ లిస్టులో ఉండటంతో జారే వర్గం మంగళవారం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో బాణాసంచాలు కాల్చి ఎంతో ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు. కాని మిగిలిన ఇద్దరు అభ్యర్థులు అనుచరులు మాత్రం సంబరాలకు చాలా దూరంగా వున్నారు. టికెట్ కోసం ఆశ పెట్టుకొని గత దశాబ్ద కాలం పైగా పార్టీ కోసం పని చేసిన సున్నం నాగమణి గత శాసన సభ ఎన్నికల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని చివరి క్షణంలో కూటమి తరుపున అభ్యర్థికి అశ్వారావుపేట కేటాయించడంతో ఆమె ఆశలు గల్లంతయ్యాయి. ఈ సారి అయిన టికెట్ వస్తుంది అని ఎంతో ఎదురు చూసిన అమెకు మళ్ళీ నిరాశే ఎదురు అవడంతో రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తారని ఆమె వర్గం ప్రచారం మొదలు పెట్టారు. నిన్నటి వరకు పార్టీలో ఎవరికి టికెట్ వచ్చిన అందరం కలసి పని చేస్తామని చెప్పిన వారి అనుచరులు మాత్రం రెబల్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆమె సిద్ధంగా వున్నారని బరిలో ఉండేందుకు నామినేషన్ వేసేందుకు అన్ని పత్రాలు సిద్ధం చేసుకుంటున్నట్లు ఆమె వర్గం ప్రచారం చేసుకోవడం విశేషం. ఏది ఏమైనా ఆమె నామినేషన్ వేసి బరిలో చివరి వరికి ఉంటారా లేక పార్టీ అధిష్టానం బుజ్జగించి ఆమెను పార్టీ కోసం పని చేసాల చూస్తారా అని సామాన్య కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు. ఇది ఇలా ఉంటే మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లు నిన్నటి వరకు కాంగ్రెస్ కండువా వేసుకొని ప్రతి గ్రామంలో కర పత్రాలు పంచుతూ ఆరు గ్యారెంటీ లు చూసి ప్రజలు కాంగ్రెస్ కి ఓటు వేయాలని అడిగిన అయన మూడవ లిస్టులో అయన పేరు లేకపోవడంతో చేయి విడిచి కారు ఎక్కుతున్నట్లు అయన ప్రధాన అనుచరులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. మంగళవారం ప్రగతి భవన్ కి చేరుకొని బి.అర్.యస్ పార్టీ లో చేరుతున్నట్లు తాటి వర్గం ప్రచారం చేయడం తాటితో పాటు ఆయన వర్గం మొత్తం అయన బాటలోనే నడిచేందుకు సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతుంది.

ఏది ఏమైనా చాప కింద నీరులా బిఆర్ఎస్‌లో అసంతృప్తులను గత రెండు రోజులు నుండి ఓ బడా నేత ఖమ్మం నుండి వచ్చి వార్డు నెంబర్ దగ్గర నుండి యంపిటిసి ల వరకు బుజ్జగించి వారిని మెచ్చ ప్రచార రథం పైకి ఎక్కించి అసమ్మతి నేతలను లేకుండా చూస్తున్నరని తెలిసింది. ఇదే తరుణంలో కాంగ్రెస్ టికెట్ ప్రకటించిన 24 గంటల్లో అసమ్మతి నేతలు ఒకరకి ఒకరు బయట పడటం నామినేషన్ సమయం తక్కువగా ఉండటం జారే అసమ్మతి నేతలను అందరని కలిసి వారిని కలుపుకుపోయి టికెట్ సాధించినట్లు విజయం కూడా సాధిస్తాడా అనేది వేచి చూడాలని పలువురు మేధావులు చర్చించుకుంటున్నారు.

ఇఫ్లూ యూనివర్శిటీ అడ్మినిస్ట్రేషన్

అప్రజాస్వామిక చర్యలు ఖండించండి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్

నవతెలంగాణ ఖమ్మం

విద్యార్థులను రౌడిలా అరెస్ట్ చేసి, కేసులు నమోదు చేయడం దుర్మార్గపు చర్య, తక్షణమే కేసులు వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ ఒక ప్రకటనలో ఖండించారు. హైదరాబాద్ ఇంగ్లీషు అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్శిటీ (ఇఫ్లూ)లో గతనెల 18న విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిందని, విద్యార్థినిపై దాడి జరగడం వల్లన విద్యార్థులకు భద్రత కల్పించడంలో అడ్మినిస్ట్రేషన్ విఫలం అయిందని, క్యాంపస్ లో విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయడంలో పూర్తిగా వి.సి. నిర్లక్ష్యం చేస్తున్నారని, వైస్-ఛాన్సలర్ అతని పదవికాలం పూర్తయిన తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వం అండదండలతో యూనివర్శిటీలో విద్యార్థి హక్కులు కాలరాస్తున్నారని ఆరోపించారు. విద్యార్థినిపై లైంగిక దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోరాడిన విద్యార్థులపై గతంలోనే 12 మందికి క్రిమినల్ కేసులు నమోదు చేశారని, మళ్ళీ మంగళవారం కేసులు నమోదు చేశారు. ఇఫ్లూ యూనివర్శిటీ యాజమాన్యం, వి.సి. విద్యార్థులను రౌడిలుగా భావించి అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారని, నిర్బందించి, బెదిరింపులు చేస్తూ విద్యార్థులు హక్కులు కాలరాస్తున్నారని అన్నారు క్యాంపస్‌లో విద్యార్థి హక్కులు కాపాడేందుకు వారి పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు.

9న తమ్మినేని నామినేషన్

జయప్రదం చేయండి : రామిరెడ్డి పిలుపు

నవతెలంగాణ-నేలకొండపల్లి

ఈ నెల 9న పాలేరు అసెంబ్లీ సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ్మినేని వీరభద్రం నామినేషన్ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి పిలుపునిచ్చారు. తమ్మినేని నామినేషన్ జయప్రదం కోరుతూ మంగళవారం మండలంలోని మోటాపురం, చెన్నారం, రాజేశ్వరపురం, చెరువుమాదారం, నేలకొండపల్లి, కోరట్లగూడెం తదితర గ్రామాలలో విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ఉద్యమిస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో గెలిపించడం ద్వారా చట్టసభలలో ప్రజావాణి వినిపించేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

రేపు మల్లు భట్టి విక్రమార్క నామినేషన్

నవతెలంగాణ-మధిర

మధిర అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఈనెల 9న 11.45 గంటలకు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నామినేషన్ వేయనున్నట్లు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క, సూర్య విక్రమాదిత్య మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిరియాల వెంకటరమణ గుప్త తెలిపారు. భట్టి క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 9న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నామినేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఉదయం తొమ్మిది గంటలకి కార్యకర్తలందరూ క్యాంప్ కార్యాలయానికి రావాలని సూచించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు పివిఆర్ కళ్యాణమండపం ఎదురుగా ఇందిరాగాంధీ సభా ప్రాంగణంభారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయాలని సంభానిపై ఒత్తిడి

పార్టీ కోసం కష్టపడిన వారికి టిక్కెట్ ఇవ్వకుండా మోసం చేసింది

భవిష్యత్తులో ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటాం

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల స్తంభానికి మద్దతు

నవతెలంగాణ-కల్లూరు

సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడితే మాజీ మంత్రి టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ పార్టీకి పునర్జీవర్ణం పోసి గత 15 సంవత్సరాల నుండి కార్యకర్తలకు అండగా నిలబడి బలోపేతం చేస్తే ఆయనకు కాదని ఇటీవల పార్టీలో చేరిన వారి టిక్కెట్ కేటాయించడంపై సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మండల కమిటీల అధ్యక్షులు బ్లాక్ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు మనోవేదన గురై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని రామకృష్ణాపురం సంభాని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐదు మండలాల కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కమిటీ సభ్యులు, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సంభానికి టికెట్ కేటాయిస్తుందని ఆశతో గత సంవత్సరకాలం నుండి కాంగ్రెస్ పార్టీని అన్ని మండలాల్లో గ్రామ గ్రామాన పునర్జీవర్ణం పోసి కార్యకర్తలను చైతన్యపరిచి సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బతికించిన సంభాని చంద్రశేఖరకు టిక్కెట్టు కేటాయించకపోవడంపై అధిష్టానంపై ఆగ్రహ వ్యక్తం చేశారు. ఇండిపెండెంట్ గా పోటీ చేయండి మిమ్మల్ని మేము గెలిపించుకుంటాం అంటూ సంభాని చంద్రశేఖరకు భరోసా కల్పించారు. ఐదు మండలాలకు చెందిన



కమిటీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల, పదవులకు 50 మంది తమ రాజీనామా పత్రాలను సంభాని చంద్రశేఖర్‌కు అందించారు. వెంటనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయాలని భవిష్యత్తులో ఎలాంటి నిర్ణయం తీసుకున్న తామంతా మీకు అండగా ఉంటామని ముక్తకంఠంతో వారు సంభానికి హామీ ఇచ్చారు. తొందరపడి పార్టీకి రాజీనామా చేయొద్దని కాంగ్రెస్ లోనే కొనసాగుదామని ఈ విషయంపై త్వరలో చర్చించి నిర్ణయం తీసుకుందామని సంభాని చంద్రశేఖర్ నాయకులకు కార్యకర్తలకు సర్ది చెప్పారు.

చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా

జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్

నవతెలంగాణ-ఖమ్మం

చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి సీఆర్పీఎఫ్ కంపెనీల కమాండెంట్ లతో భద్రతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఆర్పీఎఫ్ బలగాలను ఎన్నికల ముందు ఇవిఎం ల స్ట్రాంగ్ రూంల భద్రత, చెక్ పోస్టుల వద్ద వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇవిఎం ల స్ట్రాంగ్ రూమ్ వద్ద సంబంధిత ఆర్వో తో తనిఖీకి వచ్చే అధికారుల, రాజకీయ పార్టీలు తదితరాల జాబితా తీసుకొని, వారిని మాత్రమే అనుమతించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతా విషయమై అడిగి తెలుసుకున్నారు. కమిషనింగ్‌కి ఈవిఎంలను స్ట్రాంగ్ రూమ్ దగ్గరే ఉన్న గదిలో చేపట్టి, తిరిగి భద్రపర్చుతారని, పోలింగ్ తేదీకి ఒకరోజు ముందు పోలింగ్ కేంద్రానికి తరలిస్తారని వారు తెలిపారు. డబ్బు, మద్యం, బహుమతుల ప్రభావం ఎన్నికల్లో నిరోధించుటకు చెక్ పోస్ట్ ల వద్ద వాహనాల తనిఖీ పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు డిసిపి ప్రసాదరావు, ఏసీపీ గణేష్, సీఆర్పీఎఫ్ కమాండెంట్లు పాల్గొన్నారు.

అర్హులైన వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దకే ఓటు

ఎంపీడీవో చంద్రశేఖర్

నవతెలంగాణ-పినపాక

ఈ ఎన్నికల్లో ఇంటి నుంచే ఓటేయాలనుకునే అర్హులైన వృద్ధులు, దివ్యాంగులు బూత్ లెవెల్ అధికారుల వద్ద ఫాం-12డీ తీసుకుని, వివరాలు నమోదు చేసి తిరిగి వారికే అందజేయాలని పినపాక ఎంపీడీవో చంద్రశేఖర్ తెలియజేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఫామ్ 12 డి ద్వారా ఓటు వేసే వారి ఇంటికి బిఎల్ఓ తో పాటు ఇద్దరు ఎన్నికల అధికారులు, ఒక పోలీస్ అధికారి బ్యాలెట్ పేపర్, బాక్సుతో వెళ్తారన్నారు. ఇంట్లో కూడా రహస్యంగానే ఓటు వేయాల్సి ఉంటుందని, ఈ ప్రక్రియను వీడియోగ్రాఫర్ రికార్డు చేస్తారని తెలియజేశారు.

కాంగ్రెస్‌తోనే పేద ప్రజల అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-పినపాక

కాంగ్రెస్ పార్టీ విజయంతోని పేద ప్రజల అభివృద్ధి సాధ్యమని పొట్లపల్లి సర్పంచ్ కళ్యాణి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు పొట్లపల్లి పంచాయతీ పరిధిలోని ఎల్లాపురం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని కరపత్రాల రూపంలో వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఉపసర్పంచ్ కస్తూరి లింగయ్య, వార్డు సభ్యులు బడే కృష్ణ, తోలెం కృష్ణ, మాజీ ఎంపీపీ పడిగ నాగయ్య, మద్దెల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి తాటి వెంకటేశ్వర్లు

దమ్మపేట ఆశీర్వాద సభలో చేరిక

ప్రకటించిన ఎంపీ నామ

నవతెలంంంగాణ-అశ్వారావుపేట



కాంగ్రెస్‌లో సీటు ఆశించి భంగపడ్డ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తిరిగి బీఆర్ఎస్‌లోకి వస్తున్నట్లు పార్లమెంట్‌లో బీఆర్ఎస్ సభపక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రకటించారు. ఈ నెల 13న దమ్మపేటలో జరిగే ప్రజా ఆశీర్వాద సభా ఏర్పాట్లు పరిశీలించడానికి వచ్చిన ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతుండగా అధిష్టానం నుండి ఫోన్ రావడంతో నామ, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఎన్నికల పరిశీలకుడు వెంకట రమణ గదిలోకి వెళ్ళి రహస్యంగా మాట్లాడి వచ్చిన అనంతరం తాటి వెంకటేశ్వర్లు తిరిగి బీఆర్ఎస్ లోకి వస్తున్నట్లు ప్రకటించారు.

ప్రయివేట్ ఎలక్ట్రీషియన్ దుర్మరణం

కొణిజర్ల : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నిరుపేద కుటుంబానికి చెందిన ప్రయివేట్ ఎలక్ట్రాషియన్ దుర్మరణం చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లక్ష్మీ పురం గ్రామానికి శీలం శ్రీనివాసరావు(36) గ్రామంలో ప్రవెట్ ఎలక్ట్రాషియన్ పనిచేస్తూ విద్యుత్ అధికారుల పనులకు తరచుగా వెళుతుంటాడు. ఈనేపథ్యంలో మంగళవారం గుబ్బగుర్తి సబ్ స్టేషన్ పరిధిలో గల మెకాలకుంట గ్రామంలో రైతుల ఏర్పాటు చేసుకున్న పొలంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ రిపేర్ కి రావడంతో సంబంధిత రైతులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో జూనియర్ లైన్ మెన్ రవి ప్రవేట్ ఎలక్ట్రాషియన్ శ్రీనివాసరావు తీసుకొని సాయంత్రం సమయంలో ట్రాన్స్ఫార్మర్ దెగ్గరికి వెళ్లి ఎల్సీ తీసుకొని మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ సప్లై తిరిగి రావడంతో ట్రాన్స్ఫార్మర్ పై నుంచి శ్రీనివాసరావు పడిపోయాడు. ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో అతని కుటుంబ సభ్యులు మృతదేహంతో న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. విషయం పోలీసులకు తెలియడంతో సిఐ సాగర్ ఎస్ఐ జె శంకర్ రావు లు ఆస్పత్రి వద్దకు చేరుకొని విద్యుత్ అధికారులతో మృతుడి కుటుంబ సభ్యులు గ్రామస్తులతో చర్చలు జరిపారు.